TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 01 VOLUME : 01 | సంచిక : 134 ISSUE NO : 134 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | బుధవారం, అక్టోబర్ 22 2025 Wednesday,october,22,2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4/- RS : 4/-

విలేకరులు కావలెను

నమస్తే భారత్

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను. పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567 9490617666

# పోలీసులు నైతిక విలువలు పాటించాలి

## మిగతా మావోయిస్టులు జన జీవన స్రవంతిలో కలవాలి’

## - అమరుడైన పోలీస్ కుటుంబానికి రూ.1 కోటి, ఉచితంగా భూమి




హైదరాబాద్, అక్టోబర్ 21: పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని గోషామహల్?లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పోలీస్? ఫ్లాగ్? డే పరేడ్ కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన పోలీస్ అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులకు సీఎం నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వచ్చినా పోలీస్ వెనుకడుగు వేయడని చెప్పారు. ఒకవైపు నెత్తురు చిందుతున్నా. మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని సీఎం వ్యాఖ్యానించారు. ఆ బాధ్యతతోనే దేశవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం ‘అక్టోబరు 21’న ‘పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం’గా ఘనంగా నిర్వహించుకుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 191 మంది పోలీస్ సిబ్బంది, తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు. గ్రేహౌండ్స్ కమాండోలు. టి. సందీప్, వి.శ్రీధర్, ఎన్. పవన్ కళ్యాణ్లు సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ వీరమరణం పొందారని చెప్పారు. అసిస్టెంట్ కమాండెంట్ బానోతు జవహర్లాల్, నల్గొండ కానిస్టేబుల్ బి.సైదులు విధినిర్వహణలో మరణించారని అన్నారు. మూడు రోజుల కింద నిజామాబాద్‌లో సీసీఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారని గుర్తుచేశారు. భర్త ప్రమోద్ ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవీ విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ సాలరీతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వీటితోపాటు పోలీస్ భద్రత సంక్షేమం నుండి రూ.16 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ వెల్ఫేర్ నుండి రూ.8 లక్షలు ఎక్స్ గ్రేషియాను ప్రమోద్ కుటుంబా నికి చెల్లించి వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. 29-06-2008 న ఒరిస్సాలో మావోయిస్టుల దాడిలో మరణించిన 33 మంది పోలీస్ కుటుంబాలకు గాజులరామారంలో 200 గజాల స్థలం కేటాయించామన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ అవలంబిస్తున్న విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం మా ప్రభుత్వానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2025 ప్రకారం, దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు ప్రథమ స్థానం లభించిందని ట్ తెలిపారు. అదేవిధంగా, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విధానంలోనూ విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేక అభినందనలు పొందిందని చెప్పారు. ఈ విజయాలు తెలంగాణ పోలీస్ సిబ్బంది నిరంతర కృషి, అంకితభావానికి నిదర్శనమని చెప్పారు. ఇలాగే, ప్రజల భద్రత, శాంతిని కాపాడుతూ, తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆశిస్తున్నట్లు చెప్పారు.

# జీవన్ రెడ్డి ఆరోపణలపై అధ్యయనం చేస్తాం



హైదరాబాద్, అక్టోబర్ 21:తనను మానసికంగా హింస పెడుతు న్నారని. కాంగ్రెస్‌ోడు అడిగితే అభివృద్ధి చేయరా? అం టూ ఆ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి చేసిన భావోద్వేగ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డి తమ సీనియర్ నేత అని.. ఆయన చెప్తున్న అంశాల ను పరిశీలిస్తామని చెప్పారు. జీవన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలపై అధ్యయనం చేస్తామన్నారు. జీవన్ రెడ్డికి ఏమైనా సమస్య లుంటే అక్కడి మంత్రి లక్ష్మణ్ పరిష్కరిస్తారని చెప్పారు. మంత్రుల్లో తనకంటే సీనియర్లు ఉన్నారని. తనకంటే జూనియర్లు ఉన్నారని వ్యాఖ్యానించారు. నిన్నటితో మంత్రి కొండా సురేఖ వివాదం ముగి సిందని చెప్పారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంఎల్సీలు, ఎమ్మెల్సీలు మాట్లాడేప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. సున్నితమైన అంశాలపై స్పందించేటప్పుడు సంయమనం పాటించాల న్నారు. కొండా సురేఖతో మాట్లాడమని సీఎం రేవంత్ ఆదేశించారని.. ముఖ్యమంత్రికి మంత్రులందరూ సమానమేనని స్పష్టం చేశారు. సురేఖకు ఉన్న ఇబ్బందులను ముఖ్యమంత్రితో చెప్పానని. తన కూతురు పొరపాటున మాట్లాడిందని కొండా దంపతులు విచారం వ్యక్తం చేశారని తెలిపారు. ఇక నుండి ఏ సమస్య ఉన్నా తనకే చెప్పమని సురేఖతో సీఎం రేవంత్ చెప్పారని వివరించారు. పార్టీలో ఉన్న సమస్యలను క్రమశిక్షణ కమిటీ పరిష్కరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ సమస్యలను చాలా పెద్ద మనసుతో పరిష్కారం చేసుకుంటామని చెప్పారు. తనను హలాల్ చేసి రోజుకింత ఎందుకు చంపే స్తున్నారు అంటూ సోమవారం జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఒకేసారి చంపండం టూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముందు అసహనం వ్యక్తం చేశారు. కమిటీలు, కాంట్రాక్టులు బీఆర్ఎస్ నుంచి వచ్చినవారికే ఇస్తున్నారని మండిపడ్డారు. తాము వలసదారులమేమీ కాదని ఆగ్రహించారు. తాము కాంగ్రెస్ కౌలుదారులం కాదని. వ్యాఖ్యాని ంచారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పై జీవన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ‘వాడెవ డు అసలు మా మీద పెత్తనం చెలాయిం చడానికి మేము చెప్తే అభివృద్ధి చేయడం లేదు! ఫిరాయింపు ఎమ్మెల్యేల మాటలు వింటున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు అడిగితేనే అభివృద్ధి చేస్తాం అని బోర్డు పెట్టుకున్నారాఅంటూవ్యాఖ్యలు చేశారు.

# ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి



న్యూఢిల్లీ, అక్టోబర్ 21: భారతదేశం.. ఆపరేషన్ సిందూర్ ద్వారా ధర్మాన్ని పాటించడమే కాకుండా ప్రతీకారం సైతం తీర్చుకుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. శక్తి, ఉత్సాహం నిండిన ఈ పండగ వేళ.. దేశ పౌరుల ందరికి ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళ వారం దేశ పౌరులను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత జరుగుతున్న రెండో దీపా వళి వేడుకలు ఇవి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ధర్మాన్ని నిలబెట్టాలని శ్రీరాముడు మనకు బోధించారని.. అలాగే అన్యాయాన్ని ఎదరించడానికి ధైర్యాన్ని సైతం ఇచ్చారని చెప్పారు. అందుకు ఈ ఏడాది మేలో జరిగిన ఆపరేషన్ సిందూరు ద్వారా ఇది నిరూపితమైందని ప్రధాని మోదీ వివరించారు. అదీకాక ఈ దీపావళి వేళ దేశంలోని మారుమూల జిల్లాల్లో సైతం దీపాలు వెలిగించి పండగ చేసుకున్నారని పేర్కొన్నారు. దేశంలో నక్సలిజం, మావోయిస్టులను దాదాపుగా నిర్మూలించామని.. అందువల్లే ఇది సాధ్యమైందని వివరించారు. చాలా మంది మాజీ తీవ్రవాదులు జనజీవన స్రవంతిలో కలిసి.. రాజ్యాంగంపై నమ్మకంతో అభివృద్ధికి దోహదపడుతున్నారని చెప్పారు. దసరా నవరాత్రులు ప్రారంభ వేళ.. జీఎస్టీ ధరలను భారీగా తగ్గించామన్నారు. ఇదంతా భవిష్యత్తు తరం కోసం సంస్కరణలలో భాగంగా వీటిని చేపట్టామన్నారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలోని పౌరులకు రూ. వేల కోట్లు ఆదా చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. అంతే కాకుండా ఈ నిర్ణయం జీవితాన్ని సులభతరం చేయడంతోపాటు ఆర్థిక వృద్ధిని పెంచుతుందన్నారు. ఒక భారత్, ఉత్తమ భారత్ స్ఫూర్తిని నిలబెట్టడం కోసం స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. అన్ని భాషల పట్ల గౌరవం పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన సైతం కల్పించుకోవాలని కోరారు. తగ్గించాలని.. మెరుగైన ఆరోగ్యం కోసం యోగా చేయాలని ప్రజలకు ఆయన సూచించారు. ఇక దీపావళికి సరికొత్త అర్థాన్ని ప్రధాని మోదీ తెలిపారు. ఒక దీపం మరో దీపం వెలిగించినప్పుడు.. కాంతి మరింత బలంగా పెరుగుతుందన్నారు. ఈ దీపావళి పండగ సందర్భంగా సమాజంలో సామరస్యం, సహకారంతోపాటు సానుకూలతను విస్తరింప చేయాలని ప్రజలను ప్రధాని మోదీ కోరారు.

# టీమిండియాకు సెమీస్ ఛాన్స్ ఉందా



వరల్డ్ కప్ లీగ్ దశ మ్యాచ్‌లు తుది అంకానికి చేరుతున్నాయి. టాప్ గేర్‌లో దూసుకెళ్లిన మూడు జట్లు సెమీస్ బెర్తులు ఖరారు చేసుకోగా చివరి బెర్తు ఎవరిది? అనేది ఉత్కంఠ రేపుతోంది. నాలుగో సెమీస్ స్థానం కోసం ప్రధానంగా భారత్, న్యూజిలాండ్ మధ్యే గట్టి పోటీ నెలకొంది. అయితే.. పాక్, శ్రీలంక కూడా రేసులోనే ఉన్నాయి. దాంతో.. తదుపరి మ్యాచ్ ఫలితాలను బట్టి చివరి బెర్తు నిర్ణయమవుతుంది. ప్రస్తుతం రెండు విజయాలతో టీమిండియా ఖాతాలో 4 పాయింట్లు ఉన్నాయి. నెట్‌రన్ రేటు 0.526 గా ఉంది. చివరి రెండు మ్యాచుల్లో న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌తో భారత్ తలపడనుంది.


# ఆ ధైర్యం మీకు లేదా



హైదరాబాద్, అక్టోబర్ 21: కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపైనర్స్ లిస్ట్‌లో దానం నాగేందర్ పేరు చేర్చ టం సిగ్గు చేటని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. మంగ ళవారం ఇబ్రహీంనగర్‌లోని బస్తీ దవాఖానను సందర్శించిన కేటీఆర్. పేషెంట్‌ల సమస్యలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ. దానం నాగేందర్ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారని ఎవ రు చెప్పారని ప్రశ్నించా రు. ఏ పార్టీలో ఉన్నామో దమ్ముంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలు చెప్పాలని డిమాండ్ చేశా రు. కాంగ్రెస్ పార్టీకి నీతి ఉందా అంటూ నిలదీ శారు. పార్టీ మారినోళ్ళకు సిగ్గు లేదని. ఏ పార్టీ లో ఉన్నామో చెప్పే ధైర్యం లేదంటూ మండిప డ్డారు. రాజకీయాలు కాదని. ప్రజల ప్రాణాల ను ముఖ్యమంత్రి పట్టించుకోవాలని హితవుపలి కారు. మున్సిపల్ మంత్రి లేక.. పట్టిం చుకునే వారు లేక హైదరాబాద్ అనాథగా మారిందన్నారు. హైదరాబాద్ సిటీ చెత్త చెదారంతో నిండిపోయిందని విమర్శించారు. బస్తీ దావా ఖాన సిబ్బందికి జీతాలు ఇవ్వాలని. ఆశా వర్క ర్లు, అంగన్ వాడీ సిబ్బందికి జీతాలు పెంచా లని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బస్తీ దవాఖా నలకు సుస్తీ చేసిందంటూ మండిపడ్డారు. నిర్మాణ పనులు పూర్తి చేయకుంటే. టిమ్స్ ఆసుపత్రుల ముందు వెయ్యి మందితో ధర్నా చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వానికి గుర్తు చేయటం కోసమే బస్తీ దవాఖానాల్లో ఆకస్మిక తనిఖీలను చేపట్టామని తెలిపారు. బస్తీ దవాఖానాల్లో కనీసం మందులు కూడా అందుబాటులో లేవన్నారు. కేసీఆర్ ముందు చూపుతో కరోనా సమయంలో కూడా ప్రజలు వైద్యం కోసం ఇబ్బందులు పడలేదని గుర్తుచేశారు. పట్టణంలో ఉండే పేదల కోసమే కేసీఆర్ 450 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశారని తెలిపారు. వైద్య పరీక్షలు ఉచితంగా డయాగ్నస్టిక్స్‌ను అందుబా టులోకి తీసుకురావాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం అసంభవం

# బాంబు పేల్చిన ఖర్గే



హైదరాబాద్, అక్టోబర్ 21: తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికా రంలోకి రావడం అసంభవం. రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రిగా అవకాశం ఇస్తే సర్వనాశనం చేసిండు. ఇదేదో ప్రతిప క్షాలు చెప్పిన మాటలు కాదు. స్వయం గా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చెప్పిన మాటలు! తనను కలిసిన అసంతృప్త ఎమ్మెల్యేలతో ఖర్గే తన బాధను పంచుకున్నారట. ఈ మేరకు సీనియర్ జర్నలిస్ట్, సౌత్ ఫస్ట్ ఎడిటర్ వాసు సంచలన విషయాలను బయటపెట్టారు. సౌత్ ఫస్ట్ ఎడిటర్ తెలిపిన వివరాల ప్రకారం. రేవంత్ రెడ్డి గ్యారెంటీల అమలులో ఘోరంగా విఫలం అయ్యాడని ఖర్గే విమర్శించారట. పరిపాలన గాడి తప్పిందని ప్రజలు అనుకుంటున్నారని. మంత్రుల మధ్య కీచులాటలు, వాటాల పంపకాల లొల్లి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చిందని ఆవేదన చెందారట. బీసీ రిజర్వేషన్ అంశాన్ని రేవంత్ సరిగ్గా హ్యాండిల్ చేయకపోవడం వల్ల మన పరిస్థితి రెండిటికి చెడ్డ రేవడి అయ్యిందని కాంగ్రెస్ ఎమ్మెల్యేల దగ్గర ఖర్గే వాపోయారట. హ్యాండిల్ చేయకపోవడం వల్ల మన పరిస్థితి రెండిటికి చెడ్డ రేవడి అయ్యిందని కాంగ్రెస్ మొదటి నుంచి పార్టీలో అందరినీ కలుపుకొని పోలేదని.. ఇతర పార్టీలతో కూడా సరిగ్గా సమన్వయం చేసుకోలేదని ఖర్గే అన్నారని సమాచారం. ఇప్పుడు బీసీ రిజర్వేషన్ అంశంలో కాంగ్రెస్ ఫెయిల్ అయ్యిందనే సంకేతాలు వెళ్తున్నాయని.. అది పార్టీకి తీవ్ర నష్టం చేసిందని తెలిపారట. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీకి దన్నుగా ఉన్న రెడ్లు, దళితులు ఈ అంశం వల్ల మనకు దూరం అయ్యారని పేర్కొన్నారట.. పోనీ బీసీలు అయినా మనకు దగ్గర అయ్యారా అంటే అదీ లేదు.. రేవంత్ చేసిన నిర్వాకం వల్ల అన్ని కులాల వాళ్లు కాంగ్రెస్ మీద ఆగ్రహంగానే ఉన్నారని మండిపడ్డారట. అనవసరంగా రేవంత్ ఇందులోకి రాహుల్ గాంధీ పేరును లాగాడని. ఇది రాహుల్ ఇమేజ్‌ను కూడా డ్యామేజ్ చేసిందని బాధపడ్డారట..

# వైజాగ్‌కి గూగుల్ పెట్టుబడి

## రావడానికి కారణం శాంతి భద్రతలు



అమరావతి, అక్టోబర్ 21:సమాజంలో అశాంతి సృష్టించడానికి రాజకీయ ముసుగులో కొత్త నేరాలు చేస్తున్నారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యా నించారు. మంగళగిరిబెటాలి యన్‌లో జరిగిన పోలీసు అమరవీరుల దినోత్సవం కార్యక్రమంలో సీఎం పాటు హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రాణం తాత్కా లికమని. చేసే పని శాశ్వతమని చెప్పారు. రాజకీయ కుట్ర తో ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని. కుల మత చిచ్చు పెడుతున్నారని మండిపడ్డారు. సోషల్ మీడి యా పెద్ద ఛాలెంజ్ గా మారిందని అన్నారు. వ్యక్తిగత హననానికి కొందరు పాల్పడుతున్నారని చెప్పారు. తాను ఎంతో మందిని చూస్తున్నానని.. ఇబ్బందులతోవారు కుమి లిపోతున్నారని అన్నారు. రాష్ట్ర పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామన్న సీఎం.. నేరస్తులు, సంఘవిద్రోహక శక్తుల పట్ల పోలీ సులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో అస్సలు రాజీ పడవద్దని సూచించారు. పోలీసులు ప్రభుత్వానికి, ప్రజలకు అండగా ఉండాలని. పోలీ సులకు డీఏతో పాటు సరెండర్ లీవులు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 6100 మంది కాని స్టేబుల్ లను నియమిం చామన్నారు. శాఖా పరమైన అన్ని పనులు చేస్తామని చెప్పారు. 2047 నాటి కి దేశంలో ఏపీ నంబర్ 1గా ఉండాలని ఆకాంక్షించారు. ఇందుకు అన్ని రకాల భద్రత ఉంటేనే సాధ్యమని చెప్పారు. పోలీసుల త్యాగాలు, బలిదానాల స్ఫూర్తితో తమ ప్రభుత్వం ముందుకు సాగు తుందన్నారు. గత ఏడాదిలో దేశ వ్యాప్తంగా 192 మంది అమరులయ్యారని చెప్పారు. పోలీస్ శాఖకి ఎప్పుడూ గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని సీఎం అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఆరుగురు రోడ్డు ప్రమాదంలో మరణించారని చెప్పారు. శాంతి, భద్రతల పట్ల తాను కఠినంగా ఉంటానని.. లేకుంటే రాష్ట్రానికి పెట్టుబడులు రావని అన్నారు. ఏలూరులో వికలాంగుల వాహనం అపహరించిన దొంగని పట్టుకోవడం, చెప్పులు లేని పిల్లలకి చెప్పులు కొనిపెట్టిన పెనమలూరు పోలీస్ వెంకటరత్నం లాంటి అంశాలను ఉదహరించి పోలీస్ గొప్పతనాన్ని ప్రస్తావించారు. సాంకేతికతను ఉపయోగించు కోవడం, గంజాయి, ఎర్ర చందనం అరికట్టడం కోసం పోలీసులు చేస్తున్న సేవలను కొనియాడారు. విజిబుల్ పోలీస్.. ఇన్విజిబుల్ పోలీసింగ్ ఉండాలని సూచించారు.

## సర్కార్‌కు బుద్ధి రావాలంటే జూబ్లీహిల్స్

# ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి



హైదరాబాద్, అక్టోబర్ 21: బస్తీలో ఉండే ప్రజ లకు సుస్తీ చేసి నయం చేసే విధంగా.. కేసీఆర్ బస్తీ దవాఖానలు ప్రారంభించారని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు గుర్తుచేశారు. కాం గ్రెస్ పాలనలో బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టిం దని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్‌కు బుద్ధి రావాలంటే జూబ్లీహిల్స్ ఎన్నిక ల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం ఓల్డ్ లింగంపల్లి బస్తీ దవాఖానను ఆయన సందర్శించి మాట్లాడారు. ‘బస్తీ ప్రజలకు ఇబ్బంది కలగవద్దు. తమ గడప దగ్గరనే, తమ వాకిట్లోనే వైద్యం అందించాలని ఉద్దేశ్యంతో దేశంలోనే మొట్టమొదటిసారిగా బస్తీ దవాఖా నలను బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించడం జరిగింది.’ అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 450 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తే..ఒక్క హైదరాబాదులోనే 350 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశామని హరీశ్ చెప్పారు. తమ హయాంలో 110 రకాల మందులు ఉచితంగా అందించే వాళ్ళమని పేర్కొన్నారు. 130 రకాల పరీక్షలను ఉచితంగా చేసి పేషంట్ల ఫోన్ లకే రిపోర్టులు పంపించే వాళ్ళమని వివరించారు. ఆరు నెలల నుండి జీతం రావడం లేదని.. స్టాఫ్ నర్స్ దేవమ్మకు ఐదు నెలల నుండి జీతం రాలేదు అని ఆమె చెబుతుందన్నారు. బస్తీ దవాఖానలో పనిచేసే సిబ్బందికి ఆరు నెలల నుంచి జీతాలు రాకపోతే వారు పని ఎలా చేస్తారు? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పేదొకటి చేసేదొకటని ఎద్దేవా చేశారు. ఒకటో తారీకు అందరికీ జీతాలు ఇస్తామని చెప్తున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం బస్తీ దవాఖానాలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరు నెలల నుంచి జీతం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం 60, 70 రకాల మందులు మాత్రమే అందుబాటులో ఉన్నాయని.. 40 రకాల మందులు సప్లై లేదని హరీశ్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో 108 సర్వీస్ సకాలంలో రాకపోవడం వల్ల, వైద్యం అందకపోవడం వల్ల మనిషి ప్రాణం పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైన్ షాపుల టెండర్లకు రెండు లక్షల నుండి మూడు లక్షలకు పెంచి అడ్డగోలుగా డబ్బు సంపాదించాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడని ఆరోపించారు.

# గూగుల్ లాంటి సంస్థలను స్వాగతించాల్సిందే !

హైదరాబాద్ అభివృద్ధి, సైబరాబాద్ సృష్టి ఈ రెండు ఇవాళ తెలంగాణ గతినే మార్చాయి. ఐటి అభివృద్ధితో హైదరాబాద్ ముఖచిత్రమే మారిపోయింది. రియల్ రంగంలో కొత్త పోకడలు వచ్చాయి. ఉమ్మడి ఎపిలో చంద్రబాబు పాలన ఎలా ఉన్నా, ఆయన ఏం చేసాడనే విమర్శలకు పోకుండా పరిశీలిస్తే... ఐటిని విస్తరించ డం కోసం తీసుకున్న నిర్ణయాలు ఇవాళ హైదరాబాద్‌ను అగ్రభాగాన నిలబెట్టాయి. హైటెక్ సిటీ రాకతో సైబరాబాద్ అనూహ్యంగా విస్తరించడం, అనేక దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లో ఏర్పాటు కావడంతో లక్షల్లో ఉద్యోగాలు వచ్చాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా మరికొన్ని లక్షల మంది హైదరాబాద్‌లో ఉపాధి పొందుతున్నారు. ఇక్కడి 70శాతం ఆదాయంతోనే తెలంగాణ మనగులుగుతందనడంలో సందేహం లేదు. రియల్ ఎస్టేట్ అనూహ్యంగా విస్తరించింది. ఇది కాదనలేని సత్యం. ఇప్పుడు అమరావతి నిర్మాణం, విశాఖను ఐటి హబ్‌గా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. ఎందుకంటే విడివడ్డ తెలుగు రాష్ట్రం అభివృద్ది చెందడం తెలుగువారికి గర్వకారణంగా చూడాలి. అమరావతి, విశాఖలు అభివృద్ధి చెందితే అక్కడి స్థానికులకు కూడా లక్షల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. దీనిని రాజకీయాలకు అతీతంగా అందరం స్వాగతించాల్సిందే. వైకాపా ఐదేళ్ల పాలనలో అమరావతినే కాదు, రాజధానిని తుంగలో తొక్కింది. మూడు రాజధానులంటూ అసలు రాజధాని లేకుండా చేశారు. ఇవాళ అదే వైకాప అమరావతిని, గూగుల్ రాకను వ్యతిరేకిస్తోంది. విశాఖలో అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ రావడం ఎంతో పురోగిమిస్తుందని, గూగుల్ సిఇవో సుందర్ పిచాయ్ స్వయంగా చెప్పారు. గూగుల్ సంస్థ డేటా సెంటర్ల ఏర్పాటుకు అమెరికాలోనూ భారత్‌లోనూ భారీగా పెట్టుబడులు పెడుతోంది. రాష్ట్రానికి పెట్టుబడు లు వస్తే చంద్రబాబుకు లేదా ఐటీ మంత్రి లోకేశ్‌కు వ్యక్తిగతంగా లాభం ఏమీ ఉంటుందా లేదా అన్నది ముఖ్యం కాదు. ఎందుకంటే పెట్టుబడుల ఫలితాలను ప్రజలు అనుభవిస్తారు. హైదరాబాద్ ఐటిరంగ విస్తరణెళి ఇందుకు నిదర్శనం. గూగుల్ సంస్థ రాకను మెచ్చుకోవాల్సిన వైకాపా నేతలు అదేపనిగా విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో గూగుల్ గేమ్‌చేంజర్ అనే చెప్పవచ్చు. హైదరాబాద్ తో పోటీపడేలా విశాఖకు అవకాశాలు ఉన్నాయి. సంక్షేమం పేరిట ప్రభుత్వం అదేపనిగా ఉచిత పథకాలు ప్రవేశ పెట్టడం సరికాదు. ఇలాంటి సంస్థలను ప్రోత్సహించాలి. ఇలా వచ్చేవారికి తోడ్పాటును అందించాలి. చంద్రబాబుపై నమ్మకంతో ఆంధ్రపద్రేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి మొదలైంది. గూగుల్ నిర్ణయం తర్వాత మరిన్న సంస్థలు రావచ్చు. ఇప్పటికే టిసిఎస్ కూడా తన క్యాంపస్ ప్రారంభించడానికి అంగీకరించింది. ఇదే ఒరవడి కొనసాగితే పెట్టుబడుల వెల్లువపెరుగుతుంది. అయితే జగన్ బృందం గూగుల్ సహా అనేక కంపెనీల రాకపై విమర్శలు చేస్తున్నది. పెట్టుబడులు రావడం, అభివృద్ధి జరగడం అన్నది ఎవరైనా స్వాగతించాల్సిందే. జగన్ అధికారంలో ఉండగా ఇలాంటి సంస్థల రాక అన్నది చూడలేదు. అవినీతిని వ్యవస్థీకృతం చేసిన జగన్, కల్తీ మద్యం, ఊరూపేరు లేని బ్రాండ్లతో విచ్చలవిడి నకిలీ వ్యాపారం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతోనే రాష్ట్రవ్యాప్తంగా కల్తీ మద్యం వ్యాపారం జరుగుతోందని అదే పనిగా ప్రచారం చేస్తున్నారు. నిజానికి కల్తీ మద్యం అమ్మకాలకు మాఫియా కారణం. దానివెనక రాజకీయ నేతలే ఉంటారు. ఇప్పుడు ఎపిలో పట్టుబడ్డ కల్తీకి రాజకీయ నేతలే




అండగా ఉన్నారు. అందుకే కల్తీ సారా, కల్తీ మద్యం తాగి అడపాదడపా అనేకులు మరణిస్తూనే ఉంటారు. ఇప్పుడు కల్తీ మద్యం గురించి గగ్గోలు పెడుతున్న జగన్, ఆయన అనుచరులు గతంలో వారి పాలనలో కల్తీ మద్యం సరఫరా అన్నది ప్రభుత్వ పరంగానే చేశారు. జంగారెడ్డిగూడెంతో పాటు మరికొన్ని ప్రాంతాలలో ఆ మద్యం తాగి పలువురు మరణించిన విషయం గుర్తించాలి. ములకలచెరువులో కల్తీ వ్యవహారం బయటకు రాగానే బాధ్యులందరినీ ప్రభుత్వం అరెస్టు చేసింది. వైసీపీకి చెందిన మాజీ మంత్రి జోగి రమేశ్ ప్రోద్బలంతోనే కల్తీ మద్యం తయారు చేశానని ప్రధాన నిందితుడు జనార్దనరావు చెప్పారు. ఇందులో నిజానిజాలు బయటికి వచ్చేలా కఠినంగా వ్యవహరించాలి. మద్యం కుంభకోణంలో సిట్ దర్యాప్తు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడం కూడా వారి లక్ష్యం కావచ్చు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపడంతో పాటు విపక్ష పార్టీగా వైకాపా అభివృద్ధిని కూడా స్వాగతించాలి. కానీ గూగుల్ లాంటి సంస్తల రాకను తప్పుపట్టడంమో, విమర్శించడమో సరికాదు. విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగుపడాలంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగాలి. అనేక సంస్థలు రావాలి. గూగుల్ రావాలి, టిసిఎస్ ఇతర సంస్థలు రావాలి. ఎపిలో పెట్లుబడులు లక్ష్యంగా చేపట్టిన సిఐఐ సదస్సును విజయవంతం చేయాలి. అనేక సంస్థలు వచ్చి తమ కార్యలాపాలు సాగించేలా ప్రోత్సహించాలి. అందుకు అందరూ అభినందించాలి. అప్పుడే ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి భరోసా కలుగుతుంది. అంతేకానీ వారిలో అపనమ్మకం కలిగేలా ఎవరు విమర్శలు చేసినా క్షంతవ్యం కాదు. అమెరికాలో తెలుగువారికి ఎసరు పెడుతున్న ట్రంప్ చర్యలతో ఇప్పుడక్కడ అనిశ్చితి నెలకొంది. మనవారికి ఇక్కడే ఉద్యోగాలు రావాలంటే గూగుల్ తదితర సంస్థలు రావాలి. అవి పోటీపడి తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెడితే మనం అమెరికా తదితరదేశాలకు వెళ్లాల్సిన ఆగత్యం ఉండదు.

# ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి



## ఆయోధ్యలో రామాలయం తరవాత రెండో దీపావళి

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షల్లో మోడీ ప్రస్తావన

**న్యూఢిల్లీ,అక్టోబర్21:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఓ లేఖ రాశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. ఆపరేషన్ సిందూర్ కు శ్రీరాముడే స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు.. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకుందన్నారు. 'అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత ఇది రెండో దీపావళి. ధర్మాన్ని కాపాడాలని శ్రీరాముడు మనకు బోధించాడు. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తాడు. కొన్ని నెలల క్రితం మనం చేపట్టిన ఆపరేషన్ సిందూరే దీనికి ఉదాహరణ. మనం భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం. ఈ దీపావళికి మరో ముఖ్యమైన ప్రత్యేకత ఉంది. మావోయిస్టుల నుంచి విముక్తి పొందిన అనేక జిల్లాలతో పాటు మారుమూల ప్రాంతాల్లో కూడా దీపావళి వెలుగులు నిండాయి. మన దేశ రాజ్యాంగంపై విశ్వాసంతో అనేకమంది హింసా మార్గాన్ని విడిచిపెట్టి.. జన జీవన స్రవంతిలోకి వచ్చిన అనేకమందిని మనం ఇటీవల చూశాం అని పేర్కొన్నారు. ఇది దేశానికి ఇది ఒక గొప్ప విజయం అని పేర్కొన్నారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ రేట్లను తగ్గించిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఈ జీఎస్టీ రేట్ల తగ్గింపు కారణంగా ప్రజలకు పెద్ద మొత్తంలో లబ్ది చేకూరుతుందన్నారు. ఇక, పౌరులు స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని మోదీ పిలుపునిచ్చారు. అన్ని భాషలను గౌరవించాలన్నారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. మనం తీసుకునే ఆహారంలో నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించి.. యోగాను ఆచరిద్దామన్నారు. ఈ ప్రయత్నాలన్నీ.. మనల్ని వికసిత్ భారత్ వైపు నడిపిస్తాయన్నారు. శక్తి, ఉత్సాహం నిండిన ఈ పండగ వేళ.. దేశ పౌరులందరికి ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం దేశ పౌరులను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. దసరా నవరాత్రులు ప్రారంభ వేళ.. జీఎస్టీ ధరలను భారీగా తగ్గించామన్నారు. ఇదంతా భవిష్యత్తు తరం కోసం సంస్కరణలలో భాగంగా వీటిని చేపట్టామన్నారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలోని పౌరులకు రూ. వేల కోట్ల ఆదా చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. అంతే కాకుండా ఈ నిర్ణయం జీవితాన్ని సులభతరం చేయడంతోపాటు ఆర్థిక వృద్ధిని పెంచుతుందన్నారు. ఇక భారత్, ఉత్తమ భారత్ స్ఫూర్తిని నిలబెట్టడం కోసం స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. అన్ని భాషల పట్ల గౌరవం పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన సైతం కల్పించుకోవాలని కోరారు.

# అడ్డూఅదుపులేని బంగారం ధరలు



## - తులం ధర మరో మూడువేలు పెరుగుదల

**హైదరాబాద్,అక్టోబర్21:** దేశీయ విపణిలో బంగారం, వెండి ధరలు మరోసారి భారీగా పెరిగాయి. క్రితం రోజుతో పోలిస్తే పసిడి ధర మంగలశారం దాదాపు రూ.3వేలు పెరిగింది. హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి పుత్తడి ధర రూ.1.34 లక్షలు దాటింది. అటు వెండి ధర కూడా కేజీపై దాదాపు రూ.4వేలు పెరగడం గమనార్హం. హైదరాబాద్‌లో 10 గ్రాముల బంగారం ధర (24 క్యారెట్లు) రూ.1,31,600 పలికింది. మంగళవారం ఆ మొత్తం రూ.1,34,500కు చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,21,000గా ఉంది. మరోవైపు కిలో వెండి ధర సోమవారం రూ.1,67,300 పలికింది. నేడు ఆ ధర రూ.1,71,200కు పెరిగింది. గతవారం రూ.1.85 లక్షల వరకు ఎగబాకిన వెండి ధర ఆ తర్వాత కాస్త తగ్గుతూ వచ్చింది. ఇప్పుడు మళ్లీ గిరాకీ పెరగడంతో బంగారం, వెండి ధరలు మరోసారి పరుగులు పెడుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4,335 డాలర్లు పలుకుతోంది. ఔన్సు వెండి ధర 51 డాలర్ల పైనే ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చితి, రష్యా ఉక్రెయిన్ యుద్ధం, అమెరికా టారిఫ్‌లు, డాలర్ విలువ తగ్గిపోతుండటం వంటి పరిణామాలతో పసిడిలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గుచూపుతున్నారు. ఈటీఎఫ్ (ఎక్స్ఛేంజీ ట్రేడెడ్ ఫండ్స్)లలో, కమొడిటీస్ ఎక్స్ఛేంజీలో గోల్డ్ ఫ్యూచర్స్‌పై పెట్టుబడులు పెడుతూనే ఉన్నారు. ఇక, పలు దేశాల కేంద్ర బ్యాంకులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేస్తుండటం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతోందని విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు, రాబోయేది పెళ్లిళ్ల సీజన్.

# డిప్యూటి సిఎం డికెతో కిరణ్ మజుందార్ షా భేటీ

## మేనల్లుడి వివాహానికి ఆహ్వానం అందచేత

బెంగళూరు,అక్టోబర్21(ఆర్ఎన్ఎ): భారత సిలికాన్ వ్యాలీగా అభివర్ణించే బెంగళూరులో రోడ్ల దుస్థితిపై పారిశ్రామికవేత్తల విమర్శలు, నేతల వ్యంగ్యాస్త్రాలతో ఇటీవల కర్ణాటకలో రాజకీయ దుమారం రేగిన సంగతి తెలిసిందే. ఈ వివాదం కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా మంగళవారం భేటీ అయ్యారు. ఉదయం డిప్యూటీ సీఎం నివాసానికి వచ్చిన కిరణ్ మజుందార్ షా.. తన మేనల్లుడి వివాహానికి డీకేను ఆహ్వానించారు. అంతకుముందు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నివాసానికి వెళ్లి ఆయనను కూడా పెళ్లికి ఆహ్వానించినట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. శివకుమార్‌తో భేటీ అనంతరం కిరణ్ మజుందార్ షా మీడియాతో మాట్లాకుండానే అక్కడి నుంచి వెళ్లిపోయారు. కాసేపటికి ఈ సమావేశం గురించి డీకే తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. బెంగళూరు పురోగతి, సృజనాత్మక, రాష్ట్ర అభివృద్ధి మార్గాలపై ఆమెతో చర్చించి నట్లు డీకే వెల్లడించారు. గత కొంతకాలంగా బెంగళూరు రోడ్ల పరిస్థితిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బయోకాన్ పార్క్‌కు వచ్చిన ఓ విదేశీ విజిటర్.. నగరంలోని రోడ్లు, చెత్తపై చేసిన వ్యాఖ్యలతో తాను ఇబ్బందిపడ్డానని కిరణ్ మజుందార్ షా ఓ పోస్టులో వెల్లడించారు. ఇది కాస్తా వైరల్‌గా మారింది.



CMYK

మల్కాజిగిరి

Volume : 1
Issue No : 98

బుధవారం,
అక్టోబర్ 22, 2025

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# పెనుగొండ ఆటో యూనియన్ నిర్మిస్తున్న ఆలయ నిర్మాణానికి సమ్మి గౌడ్ చిరువేరు విరాళం

- మత సామరస్యానికి ప్రతీకగా పెనుగొండ ఆటో యూనియన్ - సమ్మయ్య గౌడ్
- దేవాలయం చుట్టూ స్టీల్ ఫెన్సింగ్ కు 20వేల రూపాయలు అందించిన సమ్మిగౌడ్
- మైసమ్మ తల్లి దీవెనలతో ప్రతి ఒక్కరూ క్షేమం:ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్





**నమస్తే భారత్ :-కేసముద్రం :**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం గ్రామం పెనుగొండ ఆటో యూనియన్ మత సామరస్యానికి ప్రతీకగా, ఆటో డ్రైవర్లకు, ప్రయాణీకులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దీవిస్తూ మైసమ్మ తల్లి దేవాలయ నిర్మాణం చేపట్టారు. యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్ మాట్లాడుతూ గ్రామంలో ఆటో కేంద్రం వద్ద ఉన్న మైసమ్మ తల్లిని చెట్టు కింద కొలిచేవారమని, అనంతరం ఆటో డ్రైవర్ల సహకారంతో రేకుల షెడ్డుతో నీడను ఏర్పాటు చేసినప్పటికీ అందరినీ కంటికి రెప్పలా కాపాడుతూ మైసమ్మ తల్లికి శాశ్వత ఆలయ నిర్మాణం చేపట్టాలని సంకల్పించి ఆటో డ్రైవర్లు, గ్రామ పెద్దలు, మండలం లోని ప్రజా ప్రతినిధుల సహకారాన్ని కోరామని తెలిపారు. అడగగానే స్పందించి ఆలయం చుట్టూ ఏర్పాటు చేసే స్టీల్ ఫెన్సింగ్ కు మండల కాంగ్రెస్ నాయకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు..మామూలుగా ఆలయాలను హిందువులు మాత్రమే నిర్మిస్తారని కానీ అందుకు భిన్నంగా హిందు, ముస్లీం తేడాలు లేవని దేవుడు ఎవరికైనా ఒక్కరేనని విశ్వాసం వ్యక్తం చేస్తూ మత సామరస్యానికి ప్రతీకగా ముస్లిం సోదరులు ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందించదగ్గ విషయమని, అలాంటి వారితో నేను సైతం ఉండాలని, మైసమ్మ తల్లి దేవాలయ నిర్మాణంలో తనకు భాగస్వామ్యం కల్పించిన పెనుగొండ ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్, ఇతర సభ్యులకు సమ్మయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు షేక్ ఇమామ్ పాషా, తాటి వీరన్న,నాంచారి శ్రీను,ఈసాల లక్ష్మయ్య, కొండ బత్తుల నరేష్,
దేవరపు వెంకన్న,తాటి ఉపేందర్,ముత్యం వెంకన్న బొమ్మర మల్లయ్య,షేక్ మదార్, తాటి కుమారస్వామి, షేక్ ఇమ్రాన్,షేక్ అమీర్, చిన్నబోయిన వీరన్న, పూణెం సంతోష్,కల్తీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# విధినిర్వహణలో పోలీసులు త్యాగం స్ఫూర్తిదాయకం

- శాంతియుత సమాజం, పటిష్టమైన శాంతిభద్రతల తోనే అభివృద్ధి సాధ్యం: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.
- విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం: జిల్లా ఎస్పీ శ్రీ డాక్టర్ వినీత్
- అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి.
- విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లాగ్ డే) ను జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించారు.






**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్ :**పోలీసు పరేడ్ గ్రౌండ్లో నీ అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ డాక్టర్ వినీత్, అదనపు ఎస్పీ యం.డి రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య పోలీస్ అధికారులు ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహశక్తులచే పోరాడి చనిపోయిన పోలీస్ పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం 24ㄹ7 పనిచేస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణ తో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. ఏక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే రియాక్ట్ అయి కంట్రోల్ చేయడం జరుగుతుందని చెప్పారు. శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉందని తెలిపారు. అమరులైన పోలీసులకు,వారి కుటుంబాలకు ఎలాంటి అవసరాలు ఉన్న జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పూర్తి సహకారం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అమరులైన పోలీసులకు ప్రత్యేకంగా ఈరోజు నివాళులర్పించడం జరుగుతు ందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు ఈరోజు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారాని ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా త్యజించి, ప్రజల కోసం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి ప్రజల కోసం సంఘ విద్రోహశక్తులచే పోరాడి వీర మరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని తెలిపారు.
అక్టోబర్ 21, అంటే పోలీసు అమరవీరుల దినం. 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇది. ఈ సమరంలో ఎంతోమంది సైనికులు అమరులయ్యారు. ఆ రోజును పురస్కరించుకుంటూ, విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందాం. దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇది. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించడం జరిగింది అప్పటినుంచి దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసినఇ పోలీసులను స్మరించుకుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినముగా ప్రభుత్వం పాటిస్తోంది చెప్పారు. పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శన%శీ%. ఈ సమాజం కోరుకునేది శాంతి, స్థిరత్వం, అభివృద్ధి. పోలీసుల త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దా లుగా భౌతిక రక్షణ నుండి, సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో, సేవాభావంతో పని చేస్తుంది. విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివి చెప్పారు.అమర వీరులు అయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ



అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31వ తేదీ జాతీయ ఐక్యత దినోత్సవం వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ సంవత్సరంలో దేశవ్యాప్తంగా తీవ్రవాదులు, సంఘ విద్రోహక శక్తుల్లో 191 మంది పోలీసులు అమరులయ్యారు.నారాయణపేట జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో కానిస్టేబుల్ రాజారెడ్డి 2005 సంవత్సరంలో వీర మరణం పొందారు వారి కుటుంబ సభ్యులకు పోలీసు అండగా ఉంటారని తెలిపారు. పోలీస్ ల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు.అనంతరం జిల్లా పోలీసులు జిల్లా పోలీస్ కార్యాలయం నుండి సావర్కర్ చౌరస్తా మీదుగా సత్యనారాయణ చౌరస్తా నుండి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు జోహార్ పోలీస్ అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ వారికి నివాళులర్పిస్తూ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ యం.డీ రియాజ్, డీఎస్పీ ఎన్ లింగయ్య, పరేడ్ కమాండర్ ఆర్ ఐ నరసింహ, సిఐలు శివశంకర్, రామ్ లాల్,రాజేందర్ రెడ్డి, సైదులు, ఎస్.ఐ లు వెంకటేశ్వర్లు, నరేష్,ఎస్ యం నవీద్, బాలరాజు, భాగ్యలక్ష్మి రెడ్డి, రమేష్, సునిత, అశోక్ బాబు, ఆర్ఎస్ఐ లు శివశంకర్ శిరీష, మద్దయ్య శ్వేత, ఆర్మడు రిజర్వు పోలీస్ సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ - 2047 “ సిటిజన్ సర్వే లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి : ప్రజలకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపు



**నిర్మల్, తేదీ, అక్టోబర్ 21, 2025- ( నమస్తే భరత్ ప్రతినిధి ) :** తెలంగాణ రైజింగ్ - 2047 “ సిటిజన్ సర్వే లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన “తెలంగాణ రైజింగ్ - 2047 “ సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని అన్నారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందజేశారని పేర్కొన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం “తెలంగాణ రైజింగ్ - 2047 “ సిటిజన్ సర్వేను చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందనితెలిపారు. %www<.telangana.gov.in /telanganarising% అనే వెబ్ సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను పొందుపరచాలని
అన్నారు. శక్తివంతమైన తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# నిర్మల్ పోలీస్... మీ పోలీస్

- జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపీఎస్ బుధవారం భైంసా లో అందుబాటులో



**నిర్మల్, తేదీ, అక్టోబర్, 21, 2025 ( నమస్తే భరత్ ప్రతినిధి ) :**నిర్మల్ జిల్లా ప్రజలకు సమాచారం రేపు, అనగా 22.10.2025 (బుధవారం) నాడు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు, నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్, భైంసా క్యాంప్ కార్యాలయంలో ప్రజల పిర్యాదులు స్వీకరించేందుకు అందుబాటులో ఉంటారు.

# నిర్మల్ పోలీస్ మీ పోలీస్

- నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించిన మల్టీ జోన్ ఐజీ శ్రీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి,
- జిల్లా పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేసిన ఐజీ శ్రీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి,





**నిర్మల్, తేదీ, అక్టోబర్, 21, 2025 ( నమస్తే భరత్ ప్రతినిధి ) :**మల్టీ జోన్ ఐజీ శ్రీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, ఈరోజు నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ ని,కలిసి జిల్లాలోని శాంతిభద్రతల పరిస్థితులు, నేర నియంత్రణ చర్యలు, పోలీస్ సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహి ంచారు.ఈ సందర్భంగా ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పోలీస్ అధికారులతో సమా వేశమై, అడిషనల్ ఎస్పీలకు, ఏ ఎస్పీ లకు, ఇన్స్పెక్టర్లకు వివిధ అంశాలపై దిశానిర్దేశాలు జారీ చేశారు. జిల్లాలో శాంతిభద్రతలు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని, ప్రజల భద్రత కోసం పోలీసులు అహర్నిశలు కృషి చేస్తుండడం అభినందనీయమని పేర్కొన్నారు.

## పంట నమోదులో పాత పద్ధతినే కొనసాగించాలి సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్



**ఉట్కూర్ మండలం / నమస్తే భారత్ :**రైతుల కోసం చరవాణిలో పీఎం కిసాన్ కపాస్ యాప్ డౌన్ లోడ్ చేసుకొని పత్తి పంట వివరాలు నమోదు చేయాల్సి ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాత పద్ధతినే కొనసాగించాలని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రైతుల దగ్గర స్మార్ట్ ఫోన్లు,ఇ టర్నెట్ సౌకర్యం లేకపోవడంతో ఈ యాప్ డౌన్ లోడ్ చేసుకుని పంట వివరాలు పొందుపరచడం కష్టతరమవుతుందని తెలిపారు.

# పండుగ పూట విషాదం

- నార్సింగ్ లో కారు బీభత్సం ఓ చిన్నారి ప్రాణం తీసింది



**నమస్తే భరత్, రాజేంద్రనగర్, అక్టోబర్ 21 :** పండగ పూట నార్సింగ్ లో విషాదం చోటుచేసుకుంది, అతివేగం తో కారు ఓ చిన్నారి ప్రాణం తీసిన ఘటన నార్సింగ్ పరిధిలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్సింగ్ చెందిన నవీన్ కుమార్ తన రెండు సంవత్సరాల కొడుకు జోయలను తీసుకొని టపా సుల కోసం ఖాజా గూడా వెళ్తుండగా తిరుగు ప్రయాణంలో అల్కాపూర్ కు రాగానే వీరు ప్రయాణిస్తున్న బైకును వెనుక నుండి ఓ కారు ఢీకొట్టడంతో ఆ తాకిడికి బైకు నా ఉన్న ఇద్దరు కింద పడిపోవడం చిన్నారిపై కారు దూసుకు రావడంతో తీవ్ర రక్తస్రావం కావడం ఆసుపత్రికి తరలించే క్రమంలో తండ్రి వడిలోనే తన కొడుకు జోయల్ మృతి చెందడం జరిగిందని తెలిపారు. నవీన్ కుమార్ ఇంట్లో విషాదఛాయలనుకున్నాయి. మితిమీరిన వేగం బాలుడిని పట్టణ పెట్టుకుంది దీపావళి రోజు తమ గారాల పట్టి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు అంటూ గుండెలు బాదుకుంటున్న తల్లిదండ్రులు.

## సదర్ ఉత్సవ మేళాలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**నమస్తే భరత్, రాజేంద్రనగర్, అక్టోబర్ 21 :** సదర్ ఉత్సవ మేళాలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగిలో సదరు ఉత్సవ మేలను నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటేష్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సోదరులు కొండల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదరు ఉత్సవమేల 15 ఏళ్ల చరిత్ర ఉందని 15 సంవత్సరాల నుంచి నార్సింగ్ లో సదర్ ఉత్సవ కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. యాదవుల సంస్కృతి పౌరుషాన్ని చాటి చెప్పే ఈ సదరు ఉత్సవంలో ముఖ్య ఆకర్షణగా నిలిచే దున్నపోతులను, హర్యానా, పంజాబ్, గుజరాత్, వంటి రాష్ట్రాల నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చి విన్యాసాలు చేయించినట్లు తెలిపారు. సదర ఉత్సవ మేళాలో ఎంతోమంది పాల్గొంటున్నారని ఇది అభినందనీయమన్నారు.
ఈ కార్యక్రమంలో దున్నపోతుల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, యువకుల విన్యాసాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సదర్ ఉత్సవ మేళా తో నార్సింగి పశువుల సంత ప్రాంగణం కిటకిటలాడింది.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 98
బుధవారం, అక్టోబర్ 22, 2025
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# నిర్మల్ పోలీస్... మీ పోలీస్

- దేశ సరిహద్దులో సైనికుడు రాష్ట్ర భద్రతలో పోలీస్ ... ఇద్దరిదీ ఒకే త్యాగ పథం!
- 1959 అక్టోబర్ 21 సైనికులపట్ల సమానంగా పోలీసుల వీరతను స్మరించుకున్న దినం"
- "ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని వుండే ఒకే ఒక్క వ్యక్తి పోలీస్"
- "ప్రజల రక్షణలో అహర్నిశలు త్యాగం పోలీస్ అమరవీరుల దినం సందర్భంగా ఘన నివాళి"
- పోలీస్ అమరవీరులను స్మరిస్తూ జ్యోతి ప్రజ్వలనం, శ్రద్ధాంజలి"
- పోలీస్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్









**నిర్మల్ , తేదీ , అక్టోబర్ , 21, 2025( నమస్తే భరత్ ప్రతినిధి ) :** ఈరోజు పోలీస్ అమరవీరుల దినం సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ అమరవీరుల వారోత్సవాల కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, అమరవీరులకు ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల, మాట్లాడుతూ.దేశ సరిహద్దు భద్రతలో సైనికుడు ఎంత కీలకమో, రాష్ట్ర భద్రతలో పోలీసు కూడా అంతే కీలకమని అన్నారు.పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజా అవసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ, పోలీస్ వ్యవస్థ అన్నారు.శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు అక్టోబర్ 21 యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇది. ఈ సమరంలో కొంత మంది పోలీసు లు అమరులయ్యారు.విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందాం.దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇది. 1959 అక్టోబర్ 21న లఢఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు. వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్నదే అమరవీరుల దినం.వీరమరణం పొందిన త్యాగమూర్తుల కుటుంబాల సంక్షేమాన్ని మరియు వారికి ఆర్థిక పరమైన ప్రయెజనాలను సర్వస్వం లభింపచేయడం, ఆయా కుటుంబాలకు మానసిక బలాన్ని అందించటమే పోలీసు అమర వీరులకు మనం అందించే నిజమైన నివాళి.పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది, ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు, ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే, పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేము, ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే, ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే, అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు, దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు అని అన్నారు. శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్ళను నియంత్రించడం పోలీసు కర్తవ్యం, అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు.ఈ సందర్భంగా త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాద్యమైనత త్వరగా పరిష్కరిస్తాము అని తెలిపారు.అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు. అనంతరం పోలీసు వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ పోలీస్ అమరవీరులకు రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం ఒక్కొక్కరిగా వచ్చి అందరూ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు.ఈ సంవత్సరం అమరులైన వారి పేర్లను/ రోల్ ఆఫ్ హానర్ ను అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి చదివారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐ లు, ఆర్.ఎస్ఐ లు, డీపీఓ సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి
## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్ :**బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ ద్వారా ఈ నెల 24 న కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహణ కు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నారాయణ పేట జిల్లాలోని కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళ వారం జిల్లా కలెక్టర్ సందర్శించి ఉచిత క్యాన్సర్ శిబిరం నిర్వహణ పై కడ ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి, వైద్య శాఖ అధికారులతో ఆమె సమీక్షించారు. ఈనెల 24 న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించే క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి నిపుణులైన వైద్యులు వస్తారని, శిబిరంలో క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి ఆరోగ్య విద్య కౌన్సెలింగ్, మహిళలకు పీ ఏ పీ స్మెర్, క్లినికల్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్, మామోగ్రఫీ,అల్ట్రాసౌండ్ మెడ,అల్ట్రాసౌండ్ ఉదరం పెల్విస్,సోనో మామోగ్రఫీ, డిజిటల్ ఎక్స్ రే ఛాతీ,నోటి పరీక్షలన్ని నిపుణులైన వైద్యుల క్లినికల్ ప్రిస్క్రిప్షన్ ప్రకారం నిర్వహించబడతాయని కలెక్టర్ తెలిపారు. శిబిరానికి ఇద్దరు మహిళా వైద్యులు ఇద్దరు పురుష వైద్యులు (రేడియాలజిస్ట్‌తో సహా) నర్సులు, టెక్నీషియన్లు మరియు హౌస్ కీపింగ్ సిబ్బందితో సహా 13 మంది సహాయక సిబ్బందితో వస్తారన్నారు. క్యాన్సర్ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, క్యాన్సర్ స్క్రీనింగ్ అనేది మన ఆరోగ్యాన్ని కాపాడుకునే ముందస్తు జాగ్రత్త అని ఆమె తెలిపారు. ఎలాంటి లక్షణాలు కనిపించకపోయినా క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించడానికి ఈ స్క్రీనింగ్ దోహదపడుతుందని, ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. రాష్ట్ర హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ తో సమన్వయంతో ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన మోడల్ క్రష్ గదిని కలెక్టర్ పరిశీలించారు. వర్కింగ్ ఉమెన్స్ పిల్లల కోసం మోడల్ క్రష్ గదిని ఎంతో సుందరంగా ముస్తాబు చేశారు. అనంతరం కలెక్టర్ కోస్గి పట్టణంలో నిర్మిస్తున్న అందరిగ్రౌండ్ డ్రైనేజి పనులను మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డా. మల్లికార్జున్, కోస్గి తహసిల్దార్ బక్క శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులు.. దేవుని స్వరూపులు : రాష్ట మంత్రి నిమ్మల

- దివ్యాంగులతో దీపావళి పండుగ సంతోషాన్నిచ్చింది
- దివ్యాంగులతో గడపడం నా అదృష్టంగా భావిస్తా
- దీపావళి పండుగ నాడు కుటుంబ సమేతంగా కుమార్తె శ్రీజ, అల్లుడు పవన్ నవ దంపతులు, దివ్యాంగులతో గడిపిన మంత్రి నిమ్మల





**నమస్తే భారత్ న్యూస్ పోదూరు, అక్టోబర్ - 22 :** అభం శుభం తెలియని.. పాప పుణ్యాలు కానీ రాని.. ఎవరైనా నా బంధువులు ఆప్తులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అని భావించే భగవంతుని స్వరూపులు మానసిక దివ్యాంగులు అని, వారితో కుటుంబ సమేతంగా దీపావళి పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని తృప్తిని కలిగించిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా సోమవారం రాత్రి పాలకొల్లులో అంజలి మానసిక దివ్యాంగుల పాఠశాలలో మానసిక విద్యార్థులతో కలిసి కుటుంబ సమేతంగా మంత్రి రామానాయుడు దీపావళి పండుగను జరుపుకున్నారు. విద్యార్థులందరికీ కొత్త దుస్తులను మంత్రి రామానాయుడు, ఆయన సతీమణి సూర్య కుమారి దంపతులు, ఇటీవల కొత్తగా వివాహమైన కుమార్తె శ్రీజ, అల్లుడు పవన్ లతో కలిసి అందజేశారు. స్వయంగా స్వీట్లు తినిపించారు. కొద్దిసేపు మానసిక పిల్లలతో సరదాగా గడిపారు. వారితో కలిసి బాణా సంచాను కాల్చారు. అక్కడే ఉన్న గోశాలలో ఆవులకు దాణ తినిపించారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ కుటుంబ సమేతంగా దివ్యాంగుల మధ్య దీపావళి రోజున కుటుంబ సభ్యులు లేరు అనే లోటు లేకుండా కుటుంబ సమేతంగా వచ్చి వారి మధ్య పండుగ జరుపుకున్నామన్నారు. ప్రతి సంవత్సరం దీపావళి రోజున దివ్యాంగులతో గాని, ఎస్సీ, బీసీ వసతి గృహాల్లో గాని విద్యార్థులతో జరుపుకోవడం నా అదృష్టంగా భావిస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రసాద్, ధర్మారావు ఫౌండేషన్ సభ్యులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, దీప్తి అప్పారావు బొక్క రమాకాంత్, మండెల రాంప్రసాద్, మేడిశెట్టి కేశవ, కిలారు రామారావు, వందనపు ప్రసాద్, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి తర్వాత కడుపు ఉబ్బరంగా అనిపిస్తుందా ఈ హెల్తీ డ్రింక్ తాగితే చాలు



దేశవ్యాప్తంగా దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రత్యేక పూజలు, క్రాకర్లు కాల్చడం తోపాటు, పిండి వంటల విందులతో జనం ఎంతో సందడి చేశారు. అయితే, పండుగ కావడంతో చాలా మంది ఇష్టమైన స్వీట్లతో పాటు అన్నీ రకాల వంటలను ఫుల్‌గా లాగించేసి ఇప్పుడు కడుపు ఉబ్బరం సమస్యతో ఇబ్బంది పడుతుంటారు. మీరు కూడా అలానే కడపు నొప్పి సమస్యతో ఇబ్బంది పడుతున్నారా? ఈ హెల్తీ డ్రింక్ మీకు ఉపశమనం కలిగిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.నిమ్మకాయ-కొబ్బరి నీరు కలిపి తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్?గా ఉంటుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ మిశ్రమంలో ఉండే ఎలక్ట్రోలైట్స్, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

# శరీరంలో ప్రోటీన్ లోపానికి కారణమేమిటి దీన్ని లక్షణాలు ఏంటో తెలుసా



శరీరానికి అత్యంత అవసరమైన పోషకాలలో ప్రోటీన్ ఒకటి. ఇది మన కండరాలు, చర్మం, జుట్టు, గోర్లు, ఎముకల బలాన్ని కాపాడుతుంది. ఇది శరీర కణజాలాలను మరమ్మతు చేస్తుంది. కొత్త కణాలను సృష్టించడంలో సహాయపడుతుంది. హార్మోన్లు, ఎంజైమ్‌లు, అనేక ఇతర ముఖ్యమైన రసాయనాల ఉత్పత్తిలో కూడా ప్రోటీన్ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే, ఒక వ్యక్తి సమతుల్య ఆహారం తీసుకోనప్పుడు లేదా ఎక్కువ కాలం కార్బోహైడ్రేట్లు, కొవ్వులను మాత్రమే తీసుకున్నప్పుడు ప్రోటీన్ లోపం సాధారణంగా సంభవిస్తుంది. ప్రోటీన్ లోపం శరీరాన్ని బలహీనపరుస్తుంది. రక్తహీనత, చర్మ వ్యాధులు, హార్మోన్ల అసమతుల్యత వంటి సమస్యలకు దారితీస్తుంది. దీర్ఘకాలిక లోపం రోగనిరోధక శక్తిని కూడా బలహీనపరుస్తుంది, శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడటం కష్టతరం చేస్తుంది.ప్రోటీన్ లోపం అనేక స్పష్టమైన లక్షణాలను కలిగి ఉంటుందని ఆరోగ్య నిపుణులు వివరిస్తున్నారు. నిరంతరం అలసట, బలహీనత ఉంటుంది. జుట్టు రాలడం ప్రారంభమవుతుంది, గోర్లు పెళుసుగా మారుతాయి, చర్మం నిస్తేజంగా మారుతుంది. పిల్లలలో పెరుగుదల మందగించడం, బరువు తగ్గడం లేదా ఏకాగ్రత లేకపోవడం కూడా ప్రోటీన్ లోపం సంకేతాలు. తీవ్రమైన సందర్భాల్లో కండరాల క్షీణత, తరచుగా ఇన్ఫెక్షన్లు వంటి సమస్యలు సంభవించవచ్చు. ఇంకా, గాయం మానడంలో ఆలస్యం, రోగనిరోధక శక్తి తగ్గడం, తరచుగా మానసిక స్థితిలో మార్పులు కూడా ప్రోటీన్ లోపం లక్షణాలు. వెంటనే పరిష్కరించకపోతే, ఈ పరిస్థితి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది.

# రూపాయి విలువ స్థిరీకరణకు ఆర్‌బీఐ ప్రయత్నాలు.. 7.7 బిలియన్ డాలర్ల విక్రయం



అమెరికాతో వాణిజ్య ప్రతిష్టంభన నేపథ్యంలో రూపాయి మారకం విలువ తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రూపాయి విలువను స్థిరీకరించేందుకు భారత రిజర్వ్ బ్యాంకు (ఆర్బీఐ) రంగంలోకి దిగింది. రూపాయికి మద్దతుగా ఆగస్టు నెలలో 7.69 బిలియన్ డాలర్ల మేర విక్రయించింది. అంతకుముందు నెలతో పోలిస్తే ఇది ఏకంగా మూడు రెట్లు ఎక్కువ. జులై, ఆగస్టు నెలల్లో ఆర్బీఐ ఎలాంటి డాలర్ కరెన్సీ కొనుగోళ్లను నిర్వహించలేదు. రూపాయి విలువలో హెచ్చుతగ్గులు అతిగా ఉంటేనే తాము జోక్యం చేసుకుంటామని ఆర్బీఐ గతంలో ప్రకటించింది ఆగస్టు నెలలో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ భారీగా పతనమైన విషయం తెలిసిందే. సెప్టెంబర్ నెలలో కూడా ఈ పతనం కొంత మేర కొనసాగింది. అంతర్జాతీయంగా నెలకున్న అనిశ్చితిలు, భారత మార్కెట్‌ల నుంచి తరలిపోతున్న విదేశీ పోర్టు ఫోలియో ఇన్వెస్ట్‌మెంట్‌లు రూపాయి విలువ తగ్గేందుకు కారణమయ్యాయి

అక్టోబర్ 20న డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 87.92 వద్ద ముగిసింది. అయితే, ఇది మరింత దిగువకు జారకుండా ఆర్బీఐ జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉన్నట్టు మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇటీవల కాలంలో ఎక్కువగా పతనమైన ఆసియా కరెన్సీల్లో రూపాయి ఒకటి. ఈ ఏడాది ఇప్పటివరకూ 4.61 శాతం మేర విలువ కోల్పోయింది. అయితే, సోమ, మంగళవారాల్లో మాత్రం కొద్దిగా కోలుకుని 10 పైసల మేర పెరిగింది. సెప్టెంబర్ 23న రూపాయి విలువ 88.39 కనిష్ఠ స్థాయిని తాకింది. స్పాట్, ఫార్వర్డ్ కరెన్సీ మార్కెట్ లావాదేవీలతో రూపాయి విలువను స్థిరీకరించేందుకు ఆర్‌బీఐ ప్రయత్నిస్తుంటుంది.

# ఈ పండుగ సీజన్‌లో పతాకస్థాయికి వాణిజ్యం.. చరిత్రలో మొదటిసారి..



భారత్‌లో ఈ పండుగ సీజన్‌లో వస్తుసేవల విక్రయాలు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి చేరుకు న్నాయి. దీపావళి నాటికి ఏకంగా 6.05 లక్షల కోట్ల మేర వ్యాపారం జరిగింది. పండుగ సీజన్‌లో ఈ స్థాయిలో టర్నోవర్ నమోదు కావడం ఇదే తొలి సారని ఇండస్ట్రీ వర్గాలు తెలిపాయి గతేడాది పండుగ సీజన్‌తో పోలిస్తే ఈసారి అమ్మకాలు ఏకంగా 25 శాతం పెరిగాయి. కన్స్యూమర్ డిమాండ్ ప్రోత్సాహకరంగా ఉండటం, జీఎస్టీ సంస్కరణల వల్ల ఈసారి రిటైల్ రంగంలో వ్యాపారం పీక్స్‌కు చేరిందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సీఏఐటీ) ఓ ప్రకటనలో తెలిపింది .పలు వస్తుసేవల జీఎస్టీ పన్ను రేట్లు తగ్గడంతో కొనుగోళ్లు పెరిగినట్టు సీఏఐటీ జరిపిన ఓ సర్వేలో తేలింది. జీఎస్టీ సంస్కరణల వల్ల ఆహార ఉత్పత్తులు, ఫుట్‌వేర్, హోమ్ డెకరేషన్ వస్తువులు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు ఇలా అన్నీ వస్తువుల రేట్లు తగ్గిన విషయం తెలిసిందే. అమ్మకాలు పెరగడానికి కారణం జీఎస్టీ సంస్కరణలని సర్వేలో పాల్గొన్న దాదాపు 75 శాతం మంది వ్యాపారులు తెలిపారు. సాధారణ కిరాణా స్టోర్లలో అమ్మకాలు ఏకంగా 85 శాతం మేర పెరిగినట్టు కూడా ఈ సర్వేలో తేలింది. కేవలం నగరాల్లోనే కాకుండా గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ప్రజలు కొనుగోళ్లు పెంచారు. దీంతో, మొత్తం టర్నోవర్‌లో గ్రామీణ ప్రాంతాల వాటా 28 శాతానికి చేరుకుంది.వ్యాపార వృద్ధి కారణంగా ఈ సీజన్‌లో సుమారు 50 లక్షల మందికి తాత్కాలిక ఉపాధి దక్కిందని సీఏఐటీ తెలిపింది. లాజిస్టిక్స్, ట్రాన్స్‌పోర్టు, ప్యాకేజింగ్, డెలివరీ రంగాల్లో

ఉపాధి అవకాశాలు వచ్చాయని పేర్కొంది. ఈ ఏడాది దీపావళి సీజన్ వాణిజ్యం ఓ గొప్ప మైలురాయని ఇండస్ట్రీ వర్గాలు పేర్కొన్నాయి.

# ఆయనకు చదువుంది బుద్ధి, జ్ఞానం లేదు: జేసీ ప్రభాకర్ రెడ్డి



తాడిపత్రి, అక్టోబర్ 21: తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిపై స్థానిక మున్సిపల్ చైర్మన్, టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారికి ఆయన ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ అనుసరిస్తున్న వైఖరిపై జేసీ ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు. ఆయన ఎప్పుడూ పోలీస్ డ్రెస్‌లో కనిపించలేదంటూ ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ ఏఎస్పీకి చదువు మాత్రమే ఉందని.. బుద్ధి, జ్ఞానం, తెలివి సైతం లేవన్నారు. ఈ ఉద్యోగానికి రోహిత్ కుమార్ చౌదరి అనర్హుడని స్పష్టం చేశారు. ఏఎస్పీ కార్యాలయం ముందు తాను నిరసన చేస్తే.. రోహిత్ బయటకు రాకుండా ఇంట్లోనే దాక్కున్నాడంటూ ఎద్దేవా చేశారు. తాడిపత్రిలో ఎక్కడైనా ఘర్షణలు జరిగి రాళ్లు రువ్వుకుంటే ఈ ఏఎస్పీ భయపడి పారిపోతున్నారని విమర్శించారు. ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి తాడిపత్రికి వచ్చాక కూడా క్రైమ్ రేట్ తగ్గ లేదన్నారు. అయితే టీడీపీ అధికారంలోకి వచ్చాక క్రైమ్ రేట్ తగ్గిందని చెప్పారు. ఎక్కడో ఉత్తరప్రదేశ్‌లో ఉన్న వాడిని తాడిపత్రికి తీసుకొచ్చారంటూ ఏఎస్పీ వ్యవహారశైలిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ వాళ్లకి బుద్ధి, జ్ఞానం లేదని మండిపడ్డారు. త్వరలో పది వేల మంది ప్రజలతో సంతకాల సేకరణ చేసి.. ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిని మళ్లీ ఉత్తరప్రదేశ్‌కే పంపిస్తామని స్పష్టం చేశారు. కింది స్థాయి ఉద్యోగులైన కానిస్టేబులు, ఎస్సై, సీఐలను చూసి నేర్చుకోవాలంటూ ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరికి స్పష్టం చేశారు. గడిచిన ఐదేళ్లలో ఐఏఎస్, ఐపీఎస్‌ల వల్ల పోలీస్ వ్యవస్థ భ్రష్టు పట్టిందంటూ తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

# భీమవరం డీఎస్పీపై పవన్ సీరియస్



**అమరావతి, అక్టోబర్ 21:** భీమవరం డీఎస్పీ జయసూర్య వ్యవహారాలపై పశ్చిమ గోదావరి ఎస్పీతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్చించారు. డీఎస్పీ జయసూర్యపై పవన్ కళ్యాణ్‌కు తరచూ ఫిర్యాదులు వెళ్లాయి. పేకాట శిబిరాలు పెరిగిపోయాయని, సివిల్ వివాదాలలో జయసూర్య జోక్యం చేసుకొంటున్నారని, కొందరి పక్షం వహిస్తూ కూటమి నేతల పేరు వాడుతున్నట్లు పవన్‌కు ఫిర్యాదులు వచ్చాయి. ఈ అంశంపై వెంటనే చర్యలు ఉపక్రమించారు పవన్. పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో దీనిపై ఫోన్‌లో చర్చించారు. డీఎస్పీకి సంబంధించిన వ్యవహారంపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. డీఎస్పీ జయసూర్యపై వచ్చిన ఫిర్యాదుల విషయాన్ని ప్రస్తావించి అతడి వ్యవహారశైలిపై నివేదిక పంపించాలని ఎస్పీకి పవన్ ఆదేశాలు జారీ చేశారు. అసాంఘిక వ్యవహారాలకు డీఎస్పీ స్థాయి అధికారి అండగా ఉండటాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు. పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చకుండా చూడాలని ఎస్పీకి ఉపముఖ్యమంత్రి సూచించారు. ఇలాంటి వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. ప్రజలందరినీ సమదృష్టితో చూసి శాంతి భద్రతలను పరిరక్షించాలని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీకి పవన్ కళ్యాణ్ ఫోన్‌లో ఆదేశాలు జారీ చేశారు.

# కోనసీమ పేలుడు ఘటన మృతుల కుటుంబాలకు 15 లక్షల పరిహారం




**అమరావతి:** అంబేద్కర్ కోనసీమ జిల్లా పేలుడు ఘటనలో మృతుల కుటుంబాలకు రూ. 15 లక్షల చొప్పున పరిహారం అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. సచివాలయంలో సీఎం చంద్రబాబుతో భేటీ అయిన హోం మంత్రి అనిత, అధికారులు సురేష్, ఆకే రవికృష్ణ బాణసంచా పేలుడు ఘటనకు సంబంధించిన నివేదికను సీఎంకు అందించారు. ఒకే షెడ్డులో ఒకే చోట 14 మంది కార్మికులు మెటీరియల్ మాన్యుఫాక్చరింగ్ చేశారని, హార్డ్ మెటీరియల్ వాడటం వల్లే స్పార్క్ వచ్చి, మాన్యుఫాక్చరింగ్ జరుగుతున్న ప్రాంతంపై పడిందని నివేదికలో అధికారులు పేర్కొన్నారు. ఏ మాత్రం నిబంధనలు పాటించలేదని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. నివేదికను పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, లైసెన్సు ఇచ్చే ముందు నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనేది అధికారులు నిరంతరం తనిఖీలు చేయాలని సూచించారు. తయారీ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. ఎక్స్ ప్లోజివ్ మెటీరియల్ పై నియంత్రణ కోసం ఇక నుంచి ఆన్ లైన్ ద్వారానే కొనుగోళు జరిగేలా చూడాలన్న ముఖ్యమంత్రి బాణసంచా కోసం ఉపయోగించే పదార్థాల కొనుగోళ్లు, తయారీపై పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం లేని తయారీ కేంద్రాలను, ఆథరైజేషన్ లేని వాళ్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించొద్దని సీఎం పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే పీడీ యాక్ట్ కేసులు పెట్టి కఠినంగా వ్యవహరించాలని ఆదేశాలు జారీ చేశారు. బాణసంచా తయారీ కేంద్రాలన్నీ నిబంధనల ప్రకారమే ఉండాలన్నారు. అలాగే, పనిచేసే వారికి వ్యక్తిగత బీమా ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# వైసీపీ నేత భూమనకు పోలీసుల నోటీసులు



**తిరుపతి, అక్టోబర్ 21:** వైసీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి తిరుపతి ఎస్వీ వర్సిటీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. శ్రీ వెంకటేశ్వర గో సంరక్షణశాలలో గోవుల మృతిపై భూమన చేసిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ విషయంలోనే ఈ నెల 23న ఉదయం 11 గంటలకు విచారణ హాజరు కావాలని నోటీసుల్లో స్పష్టం చేశారు. శ్రీ వెంకటేశ్వర గోశాలలోని అధికారుల నిర్లక్ష్యం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే పదుల సంఖ్యలో గోవులు అకాల మరణం చెందాయంటూ ఇటీవల భూమన కరుణాకర్ రెడ్డి విమర్శలు చేశారు. వాటికి సరైన సంరక్షణ, వైద్యం అందించడంలో సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. అయితే, భూమన చేసిన ఈ ఆరోపణలు రాజకీయంగా సంచలనం సృష్టించాయి. మరోవైపు ఆయన చేసిన ఆరోపణలను పలువురు ఖండించారు. ఈ నేపథ్యంలోనే కొందరు భూమనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలోనే చేసిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని, సాక్ష్యాలు చూపాలంటూ భూమనకు నోటీసులు జారీ చేశారు. మరి పోలీసుల విచారణకు భూమన హాజరవుతారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది.

# ఏపీకి గూగుల్ తమిళనాడులో రచ్చ పై స్పందించిన మంత్రి లోకేష్



**అమరావతి, అక్టోబర్ 21:** గూగుల్ కంపెని ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. గూగుల్ కంపెనీ 15 బిలి యన్ డాలర్ల పెట్టుబడులు పెడుతోంది. కొద్దిరోజుల క్రితం ఓ ఇంటర్వ్యూలో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ మాట్లాడుతూ వైజాగ్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వైజాగ్‌ను అద్భుతమైన నగరం అంటూ ప్రశంసలు కురిపించారు. అయితే, ఏపీలో గూగుల్ కంపెనీ డేటా సెంటర్ ఏర్పాటు చేయ టంపై తమిళనాడులో రచ్చ మొదలైంది. అధికార డీఎంకే, ప్రతి పక్ష ఏఐఏడీఎంకేల మధ్య రచ్చ జరుగుతోంది. రెండు పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. సుం దర్ పిచాయ్ తమిళ వ్యక్తి అయినప్పటికీ గూగుల్ పెట్టుబడులను ఏపీలో పెడుతున్నాడని, స్టాలిన్ సర్కార్ పెట్టుబడులు తేలేకపో యిందని ఏఐఏడీఎమ్‌కే విమర్శలు చేస్తోంది. తమిళనాడులో జరుగుతున్న ఈ రచ్చపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ వీడియోను షేర్ చేశారు. ఆ వీడియోలో ఏఐఏడీఎంకే నాయకుడు మాట్లాడుతూ.. 'గూగుల్ కంపెనీ ఆంధ్రాలో పెట్టుబడులు పెడుతోంది. ఆ గూగుల్ కంపెనీ సీఈఓ సుందర్ పిచాయ్ మన మధురైకి చెందిన వాడు. సోషల్ మీడియా పెద్ద ఛాలెంజ్ గా మారిందని అన్నారు. వ్యక్తిగత హననానికి కొందరు పాల్పడుతున్నారని చెప్పారు. తాను ఎంతో మందిని చూస్తున్నానని.. ఇబ్బందులతోవారు కుమి లిపోతున్నారని అన్నారు. రాష్ట్ర పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామన్న సీఎం.. నేరస్తులు, సంఘవిద్రోహక శక్తుల పట్ల పోలీ సులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో అస్సలు రాజీ పడవద్దని సూచించారు. పోలీసులు ప్రభుత్వానికి, ప్రజలకు అండగా ఉండాలని. పోలీ సులకు డీఏతో పాటు సరెండర్ లీవులు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 6100 మంది కాని స్టేబుల్ లను నియమించామన్నారు. శాఖా పరమైన అన్ని పనులు చేస్తామని చెప్పారు. 2047 నాటి కి దేశంలో ఏపీ నంబర్ 1గా ఉండాలని ఆకాంక్షించారు. ఇందుకు అన్ని రకాల భద్రత ఉంటేనే సాధ్యమని చెప్పారు. పోలీసుల త్యాగాలు, బలిదానాల స్ఫూర్తితో తమ ప్రభుత్వం ముందుకు సాగు తుందన్నారు. ప్రభుత్వం గూగుల్‌కు అవకాశం ఇచ్చి ఉంటే మన రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వచ్చేవి' అని అన్నారు. దీనిపై అధికార పార్టీ నాయకుడు స్పందిస్తూ..'జయ లలిత నిర్లక్ష్యం కారణంగానే చాలా కంపెనీలు ఆంధ్రాకు వెళ్లిపోయాయి' అని అన్నారు. డీఎంకే, ఏఐఏడీఎంకే నాయకుల కామెంట్లపై నారా లోకేష్ స్పందిస్తూ.. 'సుందర్ పిచాయ్ ఏపీని కాదు.. భారత్‌ను పెట్టుబడుల కేంద్రంగా ఎంచుకున్నారు' అని స్పష్టం చేశారు.

# ఏం జరిగినా పవన్‌కు అంటగట్టే ప్రయత్నం



**గుంటూరు, అక్టోబర్ 21:** నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గంలో తిరుమలశెట్టి లక్ష్మయ్యనాయుడు హత్య ఘటనను ఎవరైనా ఖండించాల్సిందే అని జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆ ఘటనకు బాధ్యులైన వారిని ఎవరినీ వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఏం జరిగినా దానిని జనసేన పార్టీకి, అధినేత పవన్ కళ్యాణ్‌కు అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసే పార్టీ జనసేన అని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ది కోసం కులాలకు అంటగట్టడం సరైన విధానం కాదన్నారు. పవన్ కళ్యాణ్ స్పందించిన ఎన్నో ఘటనల్లో బాధితులకు న్యాయం జరిగిందని గుర్తుచేశారు. చనిపోయిన వ్యక్తి గురించి తాము మాట్లాడటం లేదన్నారు. చంపిన వ్యక్తిని నిలువునా ఉరితీయాలనే నినాదంతో అక్కడికి వెళదామని.. వైసీపీ నాయకులు వస్తారా అని సవాల్ విసిరారు. పలకరింపులను కూడా వైసీపీ నాయకులు రాజకీయం చేస్తున్నారని గాదె వెంకటేశ్వరరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పవన్ కళ్యాణ్ జోలికి వస్తే: ఎమ్మెల్యే బలరామకృష్ణకందుకూరులో జరిగిన హత్యను వైసీపీ రాజకీయం చేసి కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతోందని జనసేన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మండిపడ్డారు. హత్యను పవన్ కళ్యాణ్‌కు, జనసేనకు ఆపాదించటం సిగ్గుచేటన్నారు. కుటుంబంలో ఆర్థికపరమైన లావాదేవీల వల్ల హత్య జరిగినట్టు కుటుంబ సభ్యులే చెబుతున్నారని తెలిపారు. వైసీపీ పాలనలో నేతలు ఎవరినైనా పరామర్శించారా అని ప్రశ్నించారు. జగన్ తాడేపల్లి ప్యాలెస్ నుంచి ప్రజలను పరామర్శించటానికి ఎప్పుడైనా బయటకు వచ్చారా అని నిలదీశారు. కాపు కార్పోరేషన్ చైర్మన్‌గా పనిచేసిన జక్కంపూడి రాజా, జలవనరుల శాఖ మంత్రిగా పనిచేసిన అంబటి రాంబాబులు కాపులను ఏమైనా ఉద్ధరించారా అంటూ ఫైర్ అయ్యారు. కాపు వీరమహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జక్కంపూడి రాజా ఆత్మ విమర్శలు చేసుకోవాలన్నారు. దళిత డ్రైవర్‌ను హత్య చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబును జక్కంపూడి కుటుంబం భుజాలుపై మోశారని మండిపడ్డారు. దళితుడ్ని హత్య చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబుపై ఆ పార్టీ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ జోలికి వస్తే జనసేన నేతలు, వీరమహిళలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కాపు, కమ్మ సామాజిక వర్గాల మధ్య ఎక్కడా విభేధాలు లేవని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్పష్టం చేశారు.

# ఆ భూతం లేకపోవడంతో రెట్టింపు ఉత్సహంతో దీపావళి వేడుకలు




**అమరావతి, అక్టోబర్ 21:** రాష్ట్రాన్ని ఐదేళ్లు పట్టి పీడించిన భూతం లేనందుకు నిన్న రాష్ట్ర ప్రజలు రెట్టింపు ఉత్సాహంతో దీపావళి జరుపుకున్నారని గురజాల ఎమ్మెల్యే, తెలుగుదేశం సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మారీష కుట్రలు ఎన్ని పన్నినా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఇక ఆగదనే నమ్మకం నిన్న ప్రజల్లో కనిపించిందన్నారు. తమ పార్టీకి, తమకు ఇక రాజకీయ భవిష్యత్తు లేదనే ఆందోళన వైసీపీ నేతల మాటల్లో కనిపిస్తోందని తెలిపారు. ఎన్నికల్లో ప్రజలు అడ్డంగా నరికారు కాబట్టే 151నుంచి 11కు వచ్చారని గ్రహించాలని హితవుపలికారు. ఇంకా రఫా రఫా అంటూ విర్రవీగితే వచ్చేసారి ఆ 11 కూడా మిగలవని హెచ్చరించారు. రాక్షసుల్లా ప్రవర్తించే వైసీపీ... రాజకీయ పార్టీని కాకుండా, ఓ దొంగల ముఠాని నడుపుతోందని విమర్శించారు. జగన్ కుట్రలను, వైసీపీని ప్రజలు 53 గ్రేడ్ సిమెంట్‌తో పాతరేసి మళ్లీ పైకి లేవకుండా చేశారంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ, జగన్ డీఎన్ఏలోనే విధ్వంసం అనే విషం ఉందన్నారు. ఏ శాస్త్రవేత్త, వైద్యుడు కూడా మందు కనిపెట్టని ఈ విషం వైద్యానికో, ఆపరేషన్‌లతోనో నయమయ్యేది కాదని. ఎన్నికలు వచ్చినప్పుడల్లా ప్రజలే వైద్యులు, శాస్త్రవేత్తలుగా మారి వైసీపీ అనే విషం మళ్లీ రాష్ట్రానికి రాకుండా చూడాలని కోరారు. గూగుల్ డేటా సెంటర్ వల్ల వైసీపీ నేతల బిడ్డలు కూడా బాగుపడతారని తెలిసి కూడా విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతల మద్యం కుంభకోణం అంశం నుంచి దృష్టి మళ్లించేందుకే లేని నకిలీ మద్యాన్ని సృష్టించేందుకు కుట్రపన్నారని ఫైర్ అయ్యారు. అధికారం కోసం, ధనదాహం కోసం తల్లి, చెల్లీతో పాటు ఎవరి మధ్య అయినా చిచ్చు పెట్టేందుకు జగన్ వెనుకాడరని విమర్శలు గుప్పించారు. ఆంధ్రప్రదేశ్‌పైనా, అమరావతి పైనా విషం చిమ్మటం ఇకనైనా మానుకోకుంటే వైసీపీకి మళ్లీ చావుదెబ్బ తప్పదని యరపతినేని శ్రీనివాస్ వార్నింగ్ ఇచ్చారు.

# త్వరలో పోలీస్ శాఖలో రిక్రూట్‌మెంట్



**శ్రీకాకుళం, అక్టోబర్ 21:** పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. చాలా సమస్యలు ఉన్నాయని. అయినా ఉద్యోగులకు అండగా ఉంటున్నామన్నారు. అందరు ఉద్యోగులకు డీఏ ఇచ్చామని తెలిపారు. పోలీస్ రిక్రూటమెంట్ జరగాల్సిన అవసరం ఉందని చెప్పారు. గత ఐదు సంవత్సరాల పాలనలో రిక్రూట్‌మెంట్ చేయలేదన్నారు. 6 వేల ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం రిక్రూట్ చేసిందని.. త్వరలో పోస్టింగ్ ఇస్తామని వెల్లడించారు. అందరం కలిసి శాంతి భద్రతలను కాపాడుదామని పిలుపునిచ్చారు. పోలీస్ స్టేషన్‌లు, క్వార్టర్లు సరిగాలేవని.. పోలీస్ స్టేషన్‌ల అభివృద్ధిపై దృష్టిపెడతామని స్పష్టం చేశారు. పోలీసులు, వారి కుటుంబాలకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. అమరవీరుల త్యాగాలు మరువలేమని.. వారికి నివాళులు అర్పిస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మరోవైపు ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేంజ్ డీఐజీ అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జిల్లా ఎస్పీ శివ ప్రతాప్ కిషోర్ పాల్గొన్నారు. పోలీస్ స్థూపం వద్ద పోలీస్ అమరవీరులకు పోలీస్ అధికారులు నివాళలర్పించారు. ఈ సందర్భంగా ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో పోలీస్ శాఖ పాత్ర కీలకమన్నారు. దేశంలో 191 మంది పోలీసులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారని వెల్లడించారు. పోలీస్ అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ సంవత్సరం ఐదుగురు పోలీసులు అమరులయ్యారని ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్ కుమార్ వెల్లడించారు.

# పట్టణాల్లో మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం కీలక నిర్ణయం




**అమరావతి, అక్టోబర్ 21:** రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా పట్టణాలలో తాగునీరు, డ్రైనేజీ సదుపాయాలను మెరుగు పరచడానికి ప్రభుత్వం మరో పెద్ద అడుగు వేసింది. అమృత్ 2.0 పథకం కింద 281 పనులకు రూ. 10,319. 93 కోట్ల నిధులు కేటాయిస్తూ మున్సిపల్ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఏపీయూఎఫ్ఐడీసీ , పబ్లిక్ హెల్త్, గ్రీన్ బిల్డింగ్స్ కార్పొరేషన్‌లకు ఈ పనుల నిర్మాణంతోపాటు నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు జారీ చేసి ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అయితే మొత్తం ప్రాజెక్టు ఖర్చులో కేంద్రం రూ. 2,470 కోట్లు.. రాష్ట్ర ప్రభుత్వం రూ. 2,490 కోట్లు విడుదల చేయనున్నాయి. ఇక ఫైనాన్స్ కమిషన్ నిధులు రూ. 925 కోట్లు విడుదల చేయనుంది. పట్టణాల వాటా రూ. 590 కోట్లుగా నిర్ధారించింది. అంతా కలిపి ప్రాజెక్టు క్యాపెక్స్ రూ. 6,477 కోట్లుగా.. దీనికి 10 ఏళ్ల నిర్వహణ ఖర్చు రూ. 1, 499 కోట్లుగా నిర్ణయించింది. ఇక వడ్డీ ఖర్చు కింద రూ. 2, 344 కోట్లు భారం పడనుంది. ఈ మొ త్తం ప్రాజెక్టు విలువ రూ. 10,319.93 కోట్లు. మరోవైపు ఈ పనులు తీసుకునే సంస్థలు.. ఒప్పందం సమయంలో కొంత మొ త్తం సెక్యూరిటీగా చెల్లించాలనే నిబంధనను విధించింది. ఈ పనులు సాగుతున్న సమయంలో ఈ నిధులు కట్ చేయకుండా మాఫీ చేసేందుకు అనుమతి ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం, పట్ట ణాల వాటా కోసం అవసరమైన నిధులను సేకరించేందుకు కి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇది రాష్ట్ర పట్టణాభివృద్ధి చరిత్రలో అతి పెద్ద పెట్టుబడి ప్రాజెక్ట్‌గా రికార్డుల్లో నమోదు కానుంది.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే బీజేపీ అభ్యర్థి విమర్శలు



**హైదరాబాద్, అక్టోబర్ 21:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నికలో భారతీయ జనతా పార్టీ విజయం ఖాయమని ఆ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. పదేళ్ల బీఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదని విమర్శించారు. జూబ్లీహిల్స్ రోడ్లను చూస్తేనే తెలుస్తోంది వారు చేసిన అభివృద్ధి ఏంటనేది అని అన్నారు. ఎక్కడ చూసినా రోడ్లపై మురుగు నీరు పారుతోందని తెలిపారు. అభివృద్ధి కోసం బీజేపీకి ఓటు వేయాలని కోరారు. ప్రజల కోసం పోరాటం చేసే పార్టీ బీజేపీ అని స్పష్టం చేశారు. గెలిపిస్తే పోరాటం చేసైనా జూబ్లీహిల్స్‌ను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అన్నదమ్ముల లాంటి వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఒకటే అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని లంకల దీపక్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.కాగా. బీజేపీ జూబ్లీహిల్స్ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారు. ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేయనున్నారు బీజేపీ అభ్యర్థి. మరి కాసేపట్లో వెంకటగిరి కాలనీ నుంచి ర్యాలీ మొదలుకానుంది. ఈ ర్యాలీలో బీజేపీ అగ్ర నాయ కులు పాల్గొననున్నారు. కాగా.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నామి నేషన్లకు నేడే చివరి రోజు. మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లను రిటర్నింగ్ ఆఫీసర్ స్వీకరించనున్నారు. చివరి రోజు కావడంతో భారీగా నామినేషన్లు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ఇప్పటి వరకు మొత్తం 94 మంది 127 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. కాంగ్రెస్ నుంచి ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ రెండు సెట్ల నామినేషన్ వేశారు. బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత మూడు సెట్ల నామినేషన్ వేశారు. బీఆర్ఎస్ నుంచి పి. విష్ణు వర్ధన్ రెడ్డి డమ్మీ నామినేషన్ వేశారు. నామినేషన్లను రేపు స్క్రూటినీ చేయనున్నారు అధికారులు. ఈనెల 24 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంది.

# ముగిసిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నామినేషన్ల గడువు




తెలంగాణలోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నామినేషన్ల గడువు అక్టోబరు 20న మధ్యాహ్నం 3 గంటలతో ముగిసింది. చివరి రోజు కావడంతో భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. మధ్యాహ్నం 3 గంటల తర్వాత నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులను అధికారులు అనుమతించలేదు. ఆ సమయానికి గేటులోపల ఉన్నవారికే అవకాశం కల్పించారు. ఇప్పటివరకూ మొత్తం 150కిపైగా నామినేషన్లు దాఖలైనట్టు తెలుస్తోంది. కాగా, తాము క్యూలైన్‌లో నిరీక్షిస్తుంటే.. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని నేరుగా లోపలికి అనుమతించడంపై స్వతంత్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. రిటర్నింగ్ ఆఫీసు ఎదుట వారు ఆందోళనకు దిగారు. తాము ఉదయం నుంచి లైన్‌లో వేచిచూస్తుంటే అప్పుడే వచ్చిన దీపక్ రెడ్డిని ఎలా అనుమతిస్తారని అధికారులను నిలదీశారు. స్వతంత్రులు, రీజనల్ రింగ్ రోడ్డు బాధిత రైతులు, ఓయూ, నిరుద్యోగ సంఘాల నేతలు కూడా చివరి రోజున నామినేషన్లు దాఖలు చేశారుమరోవైపు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లతో కలిసి వచ్చిన బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి నామినేషన్ దాఖలుచేశారు. ముందుగా వెంకటగిరిలోని విజయదుర్గ పోచమ్మ గుడిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావులతో కలిసి దీపక్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతర అక్కడి నుంచి భారీ ర్యాలీగా షేక్‌పేట ఎమ్మార్వో ఆఫీసుకు చేరుకుని వెళ్లి నామినేషన్ వేశారు. చివరి రోజు కావడంతో స్వతంత్రులు భారీగా నామినేషన్లు వేయడానికి వచ్చారు. మధ్యాహ్నం 12 గంటల వరకు 13 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు. అక్టోబరు 22 బుధవారం నుంచి ఈ నామినేషన్ల స్క్రూట్నీ జరుగుతుందని, ఆర్మో సాయిరాం వీటిని పరిశీలించనున్నారని అధికారులు వెల్లడించారు. అలాగే, నామినేషన్ల ఉప-సంహరణకు చివరి తేదీ అక్టోబరు 24 కాగా... నవంబరు 11న పోలింగ్ నిర్వహించి, నవంబరు 14 ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు.

# బీఆర్ఎస్ 40 మంది స్టార్ క్యాంపెయినర్స్



**హైదరాబాద్, అక్టోబర్ 21:**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం 40 మంది స్టార్ క్యాంపెయినర్స్ నియమించింది బీఆర్ఎస్ పార్టీ. అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు సహా.. 40 మంది సీనియర్ నేతల పేర్లను విడుదల చేసింది. నవంబర్ 11న జరగనున్న ఈ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత గోపీనాథ్‌ను అధికారిక అభ్యర్థిగా ప్రకటించిన బీఆర్ఎస్, క్యాంపెయిన్‌ను మరింత బలోపేతం చేయడానికి ఈ చర్య తీసుకుంది. ఈ జాబితాలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, మహమూద్ అలీ, పి. సబితా ఇంద్రా రెడ్డి, ఎమ్మెల్యేలు కలేరు వెంకటేష్, ముత్తా గోపాల్, మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు తదితరులు ఉన్నారు. ఈ నాయకులు రోడ్ షోలు, పబ్లిక్ మీటింగులు, డోర్-టు-డోర్ క్యాంపెయిన్‌ల ద్వారా ఓటర్లను చేరుకుని, పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేస్తారు. కేసీఆర్.. పార్టీ అభ్యర్థికి బీ-ఫారమ్ ఇంకా రూ.40 లక్షల చెక్‌ను అందజేసిన సందర్భంగా, ఈ క్యాంపెయినర్ల జాబితా విడుదల చేసినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ ఉప ఎన్నిక కాంగ్రెస్ ప్రభుత్వంపై రిఫరెండమ్‌లా ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. 'కాంగ్రెస్‌లోని 420 హామీలు ఓటర్లను మోసం చేశాయి. బీఆర్ఎస్ పాలనలో రైతులు, కార్మికులు, మహిళలు అందరూ ప్రయోజనాలు పొందారు' అని ఆయన చెప్పుకొచ్చారు. ఈ క్యాంపెయిన్ ద్వారా బీఆర్ఎస్, సానుభూతి ఫ్యాక్టర్‌ను కూడా ఉపయోగించుకుని, జూబ్లీహిల్స్‌లో విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పార్టీ వార్ రూమ్‌ను కూడా ఏర్పాటుచేసి, క్యాంపెయిన్ వ్యూహాలను రూపొందిస్తోంది. ఈ ఎన్నికలు బీఆర్ఎస్ పునరుద్ధరణకు కీలకమైనవిగా మారతాయని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు..

# రియాజ్ ఎన్‌కౌంటర్‌పై విచారణ జరుగుతోంది



**నిజామాబాద్:** రౌడీ షీటర్ రియాద్ దాడిలో అశువులు బాసిన కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబ సభ్యులను డీజీపీ శివధర్‌రెడ్డి పరామర్శించారు. నిజామాబాద్‌లోని ప్రమోద్ స్వగృహానికి వెళ్లిన డీజీపీ ఆయన కుటుంబసభ్యులతో మాట్లాడారు. వారికి అన్నివిధాలా అండగా ఉంటామని హామీనిచ్చారు.రియాజ్ ఎన్‌కౌంటర్ ఘటనపై విచారణ జరుగుతోంది : కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చామని, మృతుని కుటుంబానికి రూ.కోటి పరిహారం, సెప్టెంబరు నెల వేతనం ఎంత తీసుకున్నారో ఆ మొత్తాన్ని పదవీ విరమణ తేదీ వరకు ప్రతి నెలా ఆయన కుటుంబానికి అందించడంతో పాటు 300 గజాల ఇంటి స్థలం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, పోలీసు భద్రత, వెల్ఫేర్ బోర్డుల నుంచి రూ.24 లక్షల పరిహారం, పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని శివధర్‌రెడ్డి తెలిపారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసే ఒక మంచి కానిస్టేబుల్‌ను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. రియాజ్ ఎన్‌కౌంటర్ ఘటనపై విచారణ జరుగుతోందని చెప్పారు. విచారణ జరుగుతున్నప్పుడు కేసు గురించి మాట్లాడితే దర్యాప్తు అధికారిని ప్రభావితం చేసినట్లు అవుతుందని అన్నారు.ఎలాంటి వేధింపులు ఉండవు : మావోయిస్టులు లొంగిపోవాలని ఇప్పటికే సీఎం సూచించారని, తెలంగాణ నుంచి ఇంకా సుమారు 65 మంది మావోయిస్టులు యాక్టివ్‌గా ఉన్నారని డీజీపీతెలిపారు. వారిపై ఉన్న కేసుల విషయంలో సానుభూతితోనే వ్యవహరిస్తామని, ఎలాంటి వేధింపులు ఉండవని వివరించారు' 'కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చాం. ప్రమోద్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం. ప్రమోద్ కుటుంబానికి రూ.కోటి పరిహారం, 300 గజాల ఇంటిస్థలం. పోలీసు భద్రత, వెల్ఫేర్ బోర్డుల నుంచి రూ.24 లక్షల పరిహారం. ప్రమోద్ కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తాం."- శివధర్‌రెడ్డి, డీజీపీనవంబర్ 24 లోపు నివేదిక సమర్పించాలి : మరోవైపు నిజామాబాద్‌లో కాల్పుల ఘటనపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ స్పందించింది. పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా రియాజ్ ఎన్‌కౌంటర్ కేసును సుమోటోగా ఎస్‌హెచ్ఆర్‌సీ స్వీకరించింది. ఘటనకు దారితీసిన పరిస్థితులు, విచారణ స్థితి కోరింది. ఎఫ్ఐఆర్, పోస్ట్‌మార్టం నివేదిక కోరింది. నవంబర్ 24లోపు నివేదిక సమర్పించాలని డీజీపీ శివధర్‌రెడ్డిని కమిషన్ ఆదేశించింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రమోద్? మృతి : నిజామాబాద్‌లో పలు దొంగతనాల కేసుల్లో నేరస్థుడిగా ఉన్న రియాజ్?ని విచారణ కోసం ప్రమోద్ ద్విచక్రవాహనంపై పోలీస్ స్టేషన్‌కు తీసుకొస్తుండగా దుండగుడు అతడ్ని కత్తితో పొడిచి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడ్డ ప్రమోద్?ను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు.కాల్పుల్లో రియాజ్ మృతి : నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రియాజ్ పారిపోయేందుకు ప్రయత్నం చేశారు. ఈ సందర్భంలో కానిస్టేబుల్? వద్ద తుపాకీ లాక్కొని ట్రిగ్గర్? నొక్కబోయాడు. తుపాకీ కింద పడేయాలని పోలీసులు హెచ్చరించినా వినకపోవడంతో నిందితుడిపై ఆర్?ఐ కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో రియాజ్ మృతి చెందాడు.

# మేడారం రోడ్ల అభివృద్ధికి రూ. 91 కోట్లు 4 లేన్లుగా రోడ్ల విస్తరణ



మేడారం మహాజాతరకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే పక్క రాష్ట్రాల నుంచి కూడా భారీ ఎత్తున భక్తులు తరలి వస్తుంటారు. కోటి మందికి పైగా భక్తులు అమ్మలను దర్శించుకుంటారు. వచ్చే సంవత్సరం జరగబోయే మేడారం జాతరను పురస్కరించుకొని, భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం మేడారంలో రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు వంటి పనులు నిర్వహించేందుకు రెడీ అయ్యింది. ఈక్రమంలో మేడారంలో రోడ్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.91 కోట్లకు పైగా నిధులను కేటాయించింది. ఈ మొత్తంతో.. ఆర్టీసీ బస్టాండ్ నుంచి జంపన్నవాగు మీదుగా స్థూపం వరకు ఉన్న రెండు వరుసల రోడ్డును నాలుగు వరుసలుగా విస్తరించనున్నారు. అలానే లోలెవల్ బ్రిడ్జిల స్థానంలో హైలెవల్ వంతెనలు నిర్మింబోతున్నారు. ఈ పనులన్నీ మరో రెండు నెలల్లో అనగా ఈ సంవత్సరం డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.మేడారం మహాజాతర సందర్భంగా కేవలం 4 రోజుల్లోనే కోటి మందికి పైగా భక్తులు అమ్మలను దర్శించుకుంటారు. దీంతో మేడారం ఆర్టీసీ బస్టాండ్ నుంచి స్థూపం వరకు.. సుమారు 3 కిలోమీటర్ల వరకు రోడ్డు మీద భక్తుల రద్దీ విపరీతంగా ఉంటుంది. ప్రస్తుతం ఈ రోడ్డు రెండు వరుసలుగా ఉండటం, మధ్యలో డివైడర్లు లేకపోవడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుంది. వచ్చే సంవత్సరం జరగబోయే మేడారం మహాజాతర కోసం ప్రభుత్వం ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటుంది. జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. రోడ్ల విస్తరణ, హైలెవల్ వంతెనల నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ వంటి పనులను డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈక్రమంలో మేడారంలో రోడ్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం తాజాగా 91 కోట్ల రూపాయలు కేటాయించింది. ఆ వివరాలు... దీంతో వీఐపీ వాహనాలు, అంబులెన్స్‌లు, పోలీసు వెహికల్స్ కూడా సులభంగా వెళ్లలేని పరిస్థితి నెలకొంటుంది. ఈ సమస్యను అధిగమించడానికి ప్రభుత్వం నిర్ణయించుకుంది. వచ్చే సంవత్సరం అనగా 2026 మహాజాతర నాటికి రోడ్డును నాలుగు వరుసలుగా విస్తరించి మధ్యలో డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలానే భవిష్యత్ అవసరాల దృష్టిలో పెట్టుకుని రోడ్డుకు ఇరువైపులా రెండు మీటర్ల వెడల్పుతో మురుగు కాలువలు కూడా నిర్మించనున్నారు. ఈ పనుల కోసం రూ.27.5 కోట్లు కేటాయించారు.రోడ్లు భవనాల శాఖ.. మేడారం జాతర కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం కోసం రోడ్ల అభివృద్ధి చేపట్టింది. తాజాగా ప్రభుత్వం ఇందుకోసం రూ.91 కోట్లను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తంలో రూ.12 కోట్లతో ఇల్లందు-పాకాల మధ్య ఉన్న రెండు లైన్ల రోడ్డును 4 లైన్లుగా విస్తరించనున్నారు. అలానే తాడ్వాయి-నార్లాపూర్ మధ్య ఉన్న4 లోలెవల్ బ్రిడ్జిల స్థానంలో.. హైలెవల్ బ్రిడ్జిలు నిర్మిస్తారు. భూపాలపల్లి-పస్రా రోడ్డుపై మొట్లగూడెం దగ్గర ఒక మైనర్ బ్రిడ్జిని, అలాగే అదే రోడ్డులో 22.810 కిలోమీటర్ల వద్ద ఉన్న లోలెవల్ కాజ్‌వేనుహైలెవల్ బ్రిడ్జిలుగా మార్చనున్నారు.అలానే మేడారం సెంట్రల్ లైనింగ్ కోసం కూడా భారీగా నిధులు కేటాయిస్తూ.. రోడ్లు భవనాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అలానే మేడారం వచ్చే అన్ని రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. ఈ పనులన్నింటికీ ప్రభుత్వం టెండర్లు పిలిచింది. ఈ సంవత్సరం డిసెంబర్ 31 నాటికి ఈ అభివృద్ధి పనులన్నీ పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# హరీష్‌కు మంత్రి అడ్లూరి ఛాలెంజ్



**హైదరాబాద్, అక్టోబర్ 21:** మాజీ మంత్రి హరీష్ రావుకుమంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ఛాలెంజ్ విసిరారు. కేబినెట్‌పై బీఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని.. కేబినెట్ సమావేశంలో వ్యక్తిగత అంశాలు చర్చ చేయలేదని తాను ప్రమాణం చేస్తానని మంత్రి స్పష్టం చేశారు. అలాగే ఈ వ్యవహారంపై మాజీ మంత్రికి సవాల్ విసిరారు మంత్రి. 'సిద్దిపేట వెంకటేశ్వర ఆలయంలో ప్రమాణం చేద్దామా? హరీష్ సెంటిమెంట్‌గా భావించే దేవుడిపై ప్రమాణం చేయగలడా? ఇద్దరం తడిబట్టలతో ప్రమాణం చేద్దామా? మా తల్లి తండ్రులపై ప్రమాణం చేసి నేను ప్రమాణం చేస్తాను. నేను ముఖ్యమంత్రి అనుమతి తీసుకొని వస్తాను. నువ్వు (హరీష్) ఆరోపించిన విషయాలను నిజమని ప్రమాణం చేయగలవా? ఏ శనివారం వస్తారో హరీష్ రావు చెప్పాలి. ఛాలెంజ్‌ను హరీష్ స్వీకరించాలి. కొండా సురేఖ బిడ్డ.. మా అందరికీ బిడ్డ లాంటిదే' అంటూ మంత్రి అడ్లూరి పేర్కొన్నారు.హరీష్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేబినెట్ మంత్రులను దండుపాళ్యం బ్యాచ్ అంటారా అంటూ ఫైర్ అయ్యారు. కేబినెట్లో జరగని విషయాలను జరిగాయని ప్రచారం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్ పార్టీ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలపై దాదాపు 600 పైగా ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులపై గత ప్రభుత్వం క్రూరంగా ప్రవర్తించిందని విమర్శించారు. రైతుల చేతులకు బేడీలు వేసిన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిదన్నారు. పదేండ్లు మేమే రాజులం తామే మంత్రులం అన్నట్టు వ్యవహరించారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ దుయ్యబట్టారు.

# రాజయ్యకు సిగ్గు, శరం లేదు: కాంగ్రెస్ ఎమ్మెల్యే ఫైర్



**హనుమకొండ, అక్టోబర్ 21:** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య వాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పందిస్తూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తాటికొండ రాజయ్యకు సిగ్గు, శరం లేదంటూ వ్యాఖ్యలు చేశారు. రాజయ్యను కేసీఆర్ ఎందుకు బర్తరఫ్ చేశారో ఇప్పటి వరకూ తెలియదన్నారు. రాజయ్య ఎవరికి ఫోన్ చేయబోయి ఎవరికి చేస్తే... మంత్రి పదవి ఊడిందో తెలియదా అని కామెంట్స్ చేశారు. రాజయ్యను తొలగిస్తే ఆయన తరఫున తాము మాట్లాడామని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని విమర్శించారు.ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరుతో వ్యవస్థలో గౌరవం లేకుండా, అభద్రత భావాన్ని కలిగించేలా చేశారని మండిపడ్డారు. ప్రమోద్ అనే కానిస్టేబుల్ మృతిని రాజకీయం చేయడం సిగ్గు చేటంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ డిపాజిట్ కూడా రాదని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.కాగా. కాంగ్రెస్‌లో వర్గపోరుపై స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. వరంగల్ కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలకు కారణం స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరే అంటూ ఆరోపణలు గుప్పించారు. కొండా సురేఖ మంత్రి పదవి లాక్కోవాలని కడియం కుట్రలు చేస్తున్నారని అన్నారు. బీసీ మంత్రిని కావాలనే మానసిక క్షోభకు గురిచేస్తున్నారంటూ మండిపడ్డారు. వేం నరేందర్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కడియం శ్రీహరి కలిసి కొండా కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ రాజయ్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి 17వ బెటాలియన్ కమాండెంట్ సురేశ్



**సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 21:** పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి అని 17 వ పోలీస్ బేటాలియన్ ఎం.ఐ. సురేశ్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డేసందర్భంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్‌లోని 17 వ బెటాలియన్ పోలీస్ బెటా లియన్‌లో నిర్వహించిన స్మృతి పరేడ్ కార్యక్రనానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ 1959లో భారత్ చైనా సరిహద్దులో విధి నిర్వహణలో అమరులైన భారత పోలీసులను స్మరిం చుకుంటూ దానికి గుర్తుగా ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం నిర్వహి ంచుకుంటామని తెలిపారు. అమరులైన పోలీసుల సేవల్ని కొనియాడారు.విధి నిర్వహణలో అమరు లైన పోలీసుల త్యాగాలు మనకు స్ఫూర్తి అన్నారు. పగలు రాత్రి తేడా లేకుండా సమాజంలో శాంతి భద్రతలను కాపాడుతూ అవసరమైతే ప్రాణత్యాగం చేయడానికి కూడా పోలీసులు వెనుకాడరని కొని యాడారు. తీవ్రవాదం, ఉగ్రవాదం, మతతత్వ ధోరణిలో సంఘ విద్రోహక శక్తులు హింసలకు పాల్పడుతున్నాయని.. ఇలాంటి శక్తుల్ని ఎదుర్కొంటూ ఎందరో పోలీసు సోదరులు వీరమరణం పొందారన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని చెప్పారు. పోలీసుల అమరత్వం నుంచి స్ఫూర్తిని, ప్రేరణ పొందుతున్నామన్నారు. పోలీసు అంటేనే పట్టుదల, ఓర్పు, సహనమని శాం తి భద్రతలు కాపాడేందుకు వారు చేసే కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ జె. జగదీశ్వర ఆర్ఐలు కుమారస్వామి, శ్యాంప్రసాద్, ఆర్ఎస్ఐ లు, పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ మైనార్టీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్



**హైదరాబాద్, అక్టోబర్ 21:**బీజేపీ మైనార్టీ మోర్చా సోషల్ మీడియా విభాగం మహిళా కన్వీనర్ రిదా ఖుద్దూస్ బీఆర్ఎస్ లో చేరారు. మైనార్టీ మోర్చా సోషల్ మీడియా కో-కన్వీనర్ మహ్మద్ బిన్ అలీ అల్ గుత్మి కూడా ఆమెతో పాటు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.బీఆర్ఎస్‌లో చేరిన అనంతరం రిదా ఖుద్దూస్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీల కోసం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పూర్తిగా ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మైనార్టీ సమాజం అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. మరోసారి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే మైనార్టీలకు నిజమైన అభివృద్ధి జరుగుతుందనే ఏకైక లక్ష్యంతో తాను పార్టీలో చేరుతున్నట్లు ఆమె స్పష్టం చేశారు.మైనార్టీల అభివృద్ధే లక్ష్యంగా పని చేయడానికి బీఆర్ఎస్ లో చేరిన రిదా ఖుద్దూస్, మహ్మద్ బిన్ అలీ అల్ గుత్మిలకు కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.

# నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు ఉత్కంఠ పోరులో బంగ్లాదేశ్‌కు చుక్కెదురు

మహిళల వన్డే ప్రపంచ కప్‌లో శ్రీలంక ఎట్టకేలకు బోణీ కొట్టింది. స్వదేశంలో వరుణుడి ప్రతాపానికి మ్యాచ్‌లు సాగక సెమీస్ రేసులో వెనకబడిన లంక.. ముంబైలో మురిసింది. ఆద్యంతం ఉత్కంఠగా సాగిన స్వల్ప స్కోర్ల మ్యాచ్‌లో ఏడు పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌ను ఓడించింది. అప్పటిదాకా గొప్పగా పోరాడిన బంగ్లా ప్లేయర్లు.. చివరి ఓవర్లో చేతు లెత్తేశారు. వరిదాకా నిలబడి జట్టును గెలిపించాలనుకున్న నిగర్ సుల్తానా (77) సహ నాలుగు వికెట్లు పడడంతో బంగ్లాకు ఓటమి తప్పలేదు. వరల్డ్ కప్ ఆరంభ మ్యాచ్‌లో పాకిస్థాన్‌కు షాకిచ్చిన బంగ్లాదేశ్ ఆ తర్వాత నుంచి పరాజయాల బాటలోనే నడుస్తోంది. ఇంగ్లండ్, న్యూజలాండ్‌పై చివరిదాకా పోరాడి ఓడిన బంగ్లా.. ఈసారి ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లో కంగు తిన్నది. సొంతగడ్డపై ఒక్క విజయాన్ని చవిచూడని శ్రీలంక చేతిలో నిగర్ సుల్తానా టీమ్ 7 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. శ్రీలంక నిర్దేశించిన 203 పరుగుల ఛేదనలో యాభై రన్స్ లోపే మూడు కీలక వికెట్లు పడినా. బంగ్లాదేశ్ మిడిలార్డర్ అద్భుతంగా పోరాడింది. కెప్టెన్ నిగర్ సుల్తానా (77 నాటౌట్), షమీన్ అక్తర్(67 రిటైర్డ్ హర్ట్)లు గొప్పగా ఆడినా.. చివరి ఓవర్లో లంక కెప్టెన్ చమరి ఆటపట్టు అద్భుతమే చేసింది. ఇద్దరిని ఎల్బీగా ఔట్ చేసిన తను జట్టును గెలిపించింది. చివరి ఓవర్లో 9 పరుగులు అవసరం కాగా.. మొదటి బంతికే రబేయా ఖాన్ ఎల్బీగా ఔటయ్యింది. రెండో బంతికి నిహిదా అక్తర్ రనౌట్. మూడో బంతికి సుల్తానా క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. అనంతరం మరుఫా అక్తర్ సైతం ఎల్బీగా ఔట్ కావడంతో లంక విబిరంలో సంబురాలు మొదలయ్యాయి. దాంతో. మెగా టోర్నీలో ఆతిథ్య జట్టు పాయింట్ల ఖాతా తెరిచింది. షోర్నా మ్యాజిక్. హాసిని ఫిఫ్టీమొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంకకు శుభారంభం దక్కలేదు. ఓపెనర్లు విఫలమైనవేళ.. కెప్టెన్ చమరి ఆటపట్టు(46) కీలక ఇన్నింగ్స్ ఆడింది. పవర్ ప్లేలో హాసిని పెరీరా(85)తో కలిసి స్కోర్ 60 దాటించింది. అయితే.. ఆటపట్టును ఔట్ చేసిన రబేయా ఖాన్ బంగ్లాకు నీలాక్షి డిసిల్వా(37) సాయంతో స్కోర్ బోర్డును ఉరికించింది పెరీరా.



వీరిద్దరూ బంగ్లా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్ని స్కోర్ 170 దాటించారు.

# అదిరిపోయే పోస్టాఫీస్ స్కీమ్



పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ ఒకసారి పెట్టుబడి పెట్టి ప్రతి నెలా స్థిర ఆదాయాన్ని అందిస్తుంది. భారత ప్రభుత్వం హామీతో మీ పెట్టుబడి సురక్షితం, మార్కెట్ రిస్క్ ఉండదు. సీనియర్లు, పదవీ విరమణ చేసినవా రు, గృహిణులకు ఇది అనువైనది. రూ.1,000 నుండి పెట్టుబడి ప్రారం భించి, 7.4 శాతం వడ్డీతో గరిష్టంగా రూ.15 లక్షల వరకు పొంద వచ్చు. పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్‌కు ఒకేసారి డిపాజిట్ చేస్తే చాలు. ఆ తర్వాత ప్రతి నెలా స్థిర వడ్డీ రేటును పొందుతారు. సీనియర్ సిటిజన్లు, పదవీ విరమణ చేసిన వ్యక్తులు లేదా గృహిణులు వంటి సాధా రణ నెలవారీ ఆదాయం కోరుకునే వారికి ఈ పథకం అనువైనది. పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్‌కు ఒకేసారి డిపాజిట్ చేస్తే చాలు.. ఆ తర్వాత ప్రతి నెలా స్థిర వడ్డీ రేటును పొందుతారు. సీనియర్ సిటిజన్లు, పదవీ విరమణ చేసిన వ్యక్తులు లేదా గృహిణులు వంటి సాధారణ నెల వారీ ఆదాయం కోరుకునే వారికి ఈ పథకం అనువైనదిఈ పథకంలో మీ డబ్బుకు భారత ప్రభుత్వం పోస్టాఫీసు ద్వారా హామీ ఇస్తుంది. దీని అర్థం మీ పెట్టుబడి పూర్తిగా సురక్షితం. మార్కెట్ హెచ్చుతగ్గుల ప్రభావం ఉండదు. కాబట్టి మీరు తక్కువ రిస్క్, నమ్మకమైన ఆదాయ ప్రణాళిక కోసం చూస్తున్నట్లయితే, ఈ ఎంపిక ఉత్తమమైనది. ఈ పథకంలో మీ డబ్బుకు భారత ప్రభుత్వం పోస్టాఫీసు ద్వారా హామీ ఇస్తుంది. దీని అర్థం మీ పెట్టుబడి పూర్తిగా సురక్షితం. మార్కెట్ హెచ్చుతగ్గుల ప్రభావం ఉండదు. కాబట్టి మీరు తక్కువ రిస్క్, నమ్మకమైన ఆదాయ ప్రణాళిక కోసం చూస్తున్నట్లయితే, ఈ ఎంపిక ఉత్తమమైనది. పోస్టాఫీస్ లో పెట్టుబడులు కేవలం రూ.1,000తో ప్రారంభించవచ్చు. అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలు సులభంగా చేరవచ్చు. ఇది చిన్న పెట్టుబడితో స్థిరమైన ఆదాయాన్ని కోరుకునే చిన్న పెట్టుబడిదారులకు ఈ పథకాన్ని సురక్షితమైన ఎంపికగా చేస్తుంది. పోస్టాఫీస్ లో పెట్టుబడులు కేవలం రూ.1,000తో ప్రారంభించవచ్చు. అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలు సులభంగా చేరవచ్చు. ఇది చిన్న పెట్టుబడితో స్థిరమైన ఆదాయాన్ని కోరుకునే చిన్న పెట్టుబడిదారులకు ఈ పథకాన్ని సురక్షితమైన ఎంపికగా చేస్తుంది. ఈ పథకం కింద రెండు రకాల ఖాతాలను తెరవవచ్చు.. సింగిల్, జాయింట్ అకౌంట్‌లు ఓపెన్ చేయవచ్చు. ఒక వ్యక్తి గరిష్టంగా రూ.9 లక్షలు పెట్టుబడి పెట్టవచ్చు, అయితే జాయింట్ ఖాతా తెరవడం వల్ల ఈ పరిమితి రూ.15 లక్షలకు పెరుగుతుంది. జాయింట్ ఖాతా ద్వారా వచ్చే నెలవారీ ఆదాయం కూడా పెరుగుతుంది, ఇది కుటుంబానికి ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ పథకం కింద రెండు రకాల ఖాతాలను తెరవవచ్చు.. సింగిల్, జాయింట్ అకౌంట్‌లు ఓపెన్ చేయవచ్చు. ఒక వ్యక్తి గరిష్టంగా రూ.9 లక్షలు పెట్టుబడి పెట్టవచ్చు, అయితే జాయింట్ ఖాతా తెరవడం వల్ల ఈ పరిమితి రూ.15 లక్షలకు పెరుగుతుంది. జాయింట్ ఖాతా ద్వారా వచ్చే నెలవారీ ఆదాయం కూడా పెరుగుతుంది, ఇది కుటుంబానికి ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రస్తుతం పోస్ట్ ఆఫీస్ వడ్డీ రేటు సంవత్సరానికి 7.4 శాతం. రూ.5 లక్షల పెట్టుబడితో నెలవారీ ఆదాయం సుమారు రూ.3,083 అవుతుంది. రూ.9 లక్షల పెట్టుబడికి ఈ మొత్తం రూ.5,550కి పెరుగుతుంది. స్థిర, సాధారణ ఆదాయాన్ని కోరుకునే వారికి ఈ పథకం అనువైనది. ప్రస్తుతం పోస్ట్ ఆఫీస్ వడ్డీ రేటు సంవత్సరానికి 7.4 శాతం. రూ.5 లక్షల పెట్టుబడితో నెలవారీ ఆదాయం సుమారు రూ.3,083 అవుతుంది. రూ.9 లక్షల పెట్టుబడికి ఈ మొత్తం రూ.5,550కి పెరుగుతుంది. స్థిర, సాధారణ ఆదాయాన్ని కోరుకునే వారికి ఈ పథకం అనువైనది.

# అడిలైడ్‌లో రోహిత్, కోహ్లీకి ఘన స్వాగతం

దాదాపు ఏడు నెలల విరామం తర్వాత టీమిండియా దిగ్గజ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తిరిగి మైదానంలోకి అడుగుపెట్టారు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న వన్డే సిరీస్‌లో పాల్గొంటున్నారు. అయితే పెర్త్‌లో జరిగిన తొలి వన్డేలో ఇద్దరూ దారుణంగా విఫలమయ్యారు. దీంతో వీరిపై విమర్శలు వెల్లువెత్తాయి. అడిలైడ్‌లో రెండో వన్డే జరగబోతోంది. గురువారం అడిలైడ్‌లో జరగబోయే రెండో వన్డేలో గెలిస్తేనే గిల్ సేన సిరీస్‌పై ఆశలు సజీవంగా ఉంచుకోగలదు. ఈ నేపథ్యంలో టీమిండియా క్రికెటర్లు ప్రాక్టీస్ కోసం అడిలైడ్ చేరుకున్నారు . వీరికి అభిమానులు ఘన స్వాగతం పలికారు. ముఖ్యంగా కోహ్లీ, రోహిత్‌లను చుట్టుముట్టారు. విమానాశ్రయంలో వీరితో ఫొటోలు, వీడియోలు కోసం ఎగబడ్డారు. అభిమానులకు ఆటోగ్రాఫ్‌లు, ఫొటోగ్రాఫ్‌లు ఇస్తూ రోహిత్, కోహ్లీ బస్సు వరకు వెళ్లారు. రోహిత్ బస్సు ఎక్కి కూర్చున్న తర్వాత కూడా అభిమానులు, జర్నలిస్ట్‌లు అతడిని ఫొటోలు, వీడియోలు తీస్తూనే ఉన్నారు . దీంతో రోహిత్ వారి వైపు చేయి చూపిస్తూ బస్సు ఎక్కి లోపలికి వచ్చేయండి అని నవ్వుతూ సైగలు చేశాడు. ఆ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా, ఆడిలైడ్‌లో గత రెండు వన్డేల్లోనూ ఆస్ట్రేలియాను భారత్ ఓడించింది. ఈసారి కూడా అదే ఫలితం రావాలని అభిమానులు ఆశిస్తున్నారు.




# పండగ వేళ పసిడి ప్రియులకు గుడ్ న్యూస్



అంతర్జాతీయ పరిణామాలు, రాజకీయ అనిశ్చిత నేపథ్యంలో పెట్టుబడ ిదారులు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తున్నారు. దీంతో పసిడికి భారీ డిమాండ్ ఏర్పడింది. రోజు రోజుకీ పసిడి ధరలు పగురు గులు పెడుతూ సరికొత్త రికార్డులను నమోదు చేసింది. అయితే దీపావళి పండగకి కొంత మేర దిగి వచ్చి పసిడి ప్రియులకు ఉపశమనం కలిగించాయి. బంగారం ధర స్వల్పంగా తగ్గింది. ధరలు తగ్గినప్పటికీ, 24 క్యారె ట్ల బంగారం ధర రూ.1 లక్ష పైన ఉంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (అక్టో బర్ 21వ తేదీ) మంగళవారం దేశీయంగా బంగారం ధర ఎలా ఉన్నదో తెలుసుకుందాం. హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల్లో నేటి ధరుహై దరాబాద్‌లో బంగారం ధర 24 క్యారెట్ల 10 గ్రామల ధర రూ.10లు తగ్గి రూ. 1,30,680లుగా కొనసాగుతోంది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.10 తగ్గి రూ. 1,19,790లుగా కొనసాగుతోంది. దాదాపు ఇవే ధరలు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖ, వరంగల్, రాజమండ్రి, పొద్దుటూరు, నిజామాబాద్ లలో ఉన్నాయి. దేశవ్యాప్తంగా ప్రధానినగరాల్లో నేటి ధరలుడిల్లీలో 22 క్యారెట్ల బంగారం రూ.1, 19, 940లకు చేరుకుంది. 24 క్యారెట్ల బంగారం 10గ్రామల ధర రూ. 1, 30, 830లకు చేరుకుంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1, 19, 790లకు చేరుకుంది. 24 క్యారె ట్ల బంగారం 10గ్రామల ధర రూ. 1, 30, 680లు గా కొనసాగుతోంది. ఇవే ధరలు చెన్నై , కోల్‌కతా, బెంగళూరు , కేరళ, పూణే వంటి ప్రధాన నగరాల్లో కూడా కొనసాగుతున్నాయి. ఈ రోజు హైదరాబాద్ సహా ప్రధాన నగరాల్లో వెండి ధరవెండి ధరలు కూడా గత కొంతకాలంగా పరుగులు పెడుతోంది. వెండి వినియోగం ఎక్కువ కావడంతో పాటు వెండి ని కూడా సురక్షితమైన పెట్టుబడిగా భావించడంతో వెండి ధరలు రోజు రోజుకీ పై పైకి చేరుకుంటున్నాయి. అయితే బంగారంలో బాటలోనే పయనిస్తూ వెండి కూడా స్వల్పంగా తగ్గింది. ఈ రోజు దేశ రాజధాని ఢిల్లీ సహా ప్రధాన నగరాల్లో వెండి ధర ఎలా ఉన్నదో తెలుసుకుందాం. వెండి ధర కిలోకు రూ. 100 లు తగ్గి దేశ రాజధాని డిల్లీతో పాటు కోల్‌కతా,ముంబై, బెంగళూరు నేడు కిలో 1,71,900లుగా కొనసాగుతోంది. హైదరాబాద్, చెన్నై, కేరళ సహా ఇతర ప్రధాన నగరాల్లో కిలో వెండి కి 100 లు తగ్గి.. నేడు 1, 89, 900లుగా కొనసాగుతోంది. పైన పేర్కొన్న బంగారం, వెండి ధరలు బులియన్ మార్కెట్ లో ఎప్పటి కప్పుడు మారుతుంటాయి. కనుక వినియోగదారులు కొనుగోలు చేసే ధరలను మళ్ళీ ఒక్కసారి సరి చూసుకోవాల్సిందిగా కోరుతున్నాం..

# నా వల్లే ఈ ఓటమి స్మృతి మంధాన కీలక కామెంట్స్

క్రికెట్ న్యూస్: ఉమెన్స్ వన్డే ప్రపంచ కప్ 2025 టోర్నీలో భారత్ ఓటముల పరంపర కొనసాగుతోంది. తొలి రెండు మ్యాచుల్లో గెలిచిన భారత్.. ఆ తర్వాత వరుసగా మూడు మ్యాచ్ ల్లో పరాజయం పాలైంది. ఆదివారం ఇంగ్లాండ్ తో జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్ లో ఇండియా 4 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈజీగా గెలవాల్సిన మ్యాచ్‌ను ఒత్తిడిని తట్టుకోలేక చేజేతులా చేజార్చుకుంది. గెలుపు ముంగిట చెత్త షాట్లతో భారీ మూల్యం చెల్లించుకుంది. ఇక భారత్ ఓటమిపై వైస్ కెప్టెన్ స్మృతి మంధాన(%వాఎతీఙఱ మీఖఅఙ్త్ఖుఅఖ%)స్పందించారు. తమ జట్టు పరాజయానికి తనదే పూర్తి బాధ్యత ఆమె తెలిపింది. తన వల్లే గెలిచే మ్యాచ్‌లో ఓటమిపాలయ్యామని, తన షాట్ ఎంపిక ఇంకాస్త మెరుగ్గా ఉండాల్సిందని అభిప్రాయపడింది. ఇంగ్లాండ్ తో జరిగిన మ్యాచ్ లో ఓటమి పాలవ్వడంతో స్మృతి కన్నీరు పెట్టుకుంది. తదుపరి మ్యాచ్‌లో ఇలాంటి తప్పిదాలు పునరావృతం కాకుండా జాగ్రత్త పడుతానని తెలిపింది. ఈ మ్యాచ్‌లో చాలా బలంగా కనిపించిన తమ బ్యాటింగ్..అనూహ్యంగా ఒక్కసారిగా కూలిపోయిందని ఆమె వెల్లడించింది. విజయ సమీకరణం బంతికి ఒక పరుగు ఉన్నా కూడా తాము చెత్త షాట్స్‌తో మూల్యం చెల్లించుకున్నామని విచారం వ్యక్తం చేసింది. తమ జట్టు పతనం తనతోనే మొదలైందని, కాబట్టి ఈ ఓటమికి తనదే పూర్తి బాధ్యతని స్మృతి చెప్పుకొచ్చింది. తన షాట్ సెలెక్షన్ కాస్త తెలివిగా ఉండాల్సిందని, గెలుస్తున్న సమయంలో చెత్తా షాట్స్ ఆడకుండా మ్యాచ్‌ను మరింత డీప్ తీసుకెళ్లాల్సిందని స్మృతి అభిప్రాయ పడింది. ఇంకా



స్మృతి మాట్లాడుతూ...'తదుపరి మ్యాచ్ గురించి ఇప్పుడే మాట్లాడాల్సిన పనిలేదు. కానీ సెమీఫైనల్ చేరాలంటే తదుపరి మ్యాచ్ కచ్చితంగా గెలవాలి. ఈ మ్యాచ్ మాకు క్వార్టర్ ఫైనల్ లాంటిది. తదుపరి మ్యాచ్ లో విజయం సాధించేందుకు కృషి చేస్తాము. ఈ ఓటమిని మేం ఓ గుణ పాఠంగా తీసుకుంటాం.'అని స్మృతి మంధాన చెప్పుకొచ్చింది. భారత్ కుతదుపరి మ్యాచ్ లు న్యూజిలాండ్, బంగ్లాదేశ్తో జరగనున్నాయి. ఇండియా సెమీస్ కు చేరాలంటే ఈ రెండు మ్యాచుల్లో తప్పనిసరిగా గెలవాలి. ఒక్క మ్యాచ్ ఓడిన సెమీస్ పై ఆశలు వదరుకోవాల్సిందేనని క్రీడా నిపుణులు చెబుతున్నారు.

# ఏఐ టెక్నాలజీతో హెచ్‌డీఎఫ్‌సీలో ఉద్యోగులను భారీగా తొలగిస్తారా

ప్రైవేటు రంగానికి చెందిన బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కారణంగా ఉద్యోగాల కోతలు ఉండబోవని ఆ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈవో శశిధర్ జగదీశన్ వెల్లడించారు. ప్రస్తుతం బ్యాంకులో జెనరేటివ్ ఏఐ సహా పలు టెక్నాలజీకి సంబంధించిన ప్రయోగాలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. వాటి ఫలితాలు 18 నుంచి 24 నెలల్లో కనిపిస్తాయని పేర్కొన్నారు. రెండో త్రైమాసిక ఫలితాల విడుదల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏఐ వినియోగం వల్ల ఉద్యోగులను తొలగించే ప్రసక్తే లేదని తెలిపారు. ఇంకా చెప్పాలంటే అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. హెచ్‌డీఎఫ్‌సీలో ఏఐ వినియోగం వల్ల ఉద్యోగులకు గొప్ప అవకాశం దక్కుతుందని సీఈవో శశిధర్ జగదీశ్ తెలిపారు. బ్యాక్‌ఎండ్ పనులు తగ్గించుకుని, ఆ సిబ్బందిని ఫ్రంట్ ఎండ్‌లో అలాగే టెక్ విభాగాల్లో ఉపయోగించుకునే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ప్రస్తుతం బ్యాంకులో %ూ×%ను నిర్ణయాలు తీసుకునే సాధనంగా కాకుండా, ప్రక్రియల మెరుగుదల కోసం ఉపయోగిస్తున్నారని శశిధర్ జగదీశ్ తెలిపారు. టర్న్‌రౌండ్ టైమ్ తగ్గించడం, సేవలను సులభతరం చేయడం, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. బ్యాక్‌ఎండ్‌లో సామర్థ్యం పెరిగిన తర్వాత, ఆ సిబ్బందిని నేరుగా కస్టమర్లతో మమేకమయ్యే విధానాల్లో వినియోగిస్తామని స్పష్టం చేశారు. బ్యాంకింగ్‌లో పలు ఏఐ ప్రయోగాలు సక్సెస్ కాలేకపోయినప్పటికీ వాటిలో నుంచి నేర్చుకుని ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. వచ్చే 18 నుంచి 24 నెలల్లో ఈ ప్రయోగాల ఫలితాలు కనిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏఐ అంటే ఉద్యోగాల కోత కాదని.. బ్యాంకింగ్ రంగంలో నూతన బాధ్యతలు, సరికొత్త అవకాశాలకు నాంది అని స్పష్టం చేశారు.




# పాక్‌కు షాకిచ్చిన అఫ్ఘాన్ ఇండియాకు



పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఆ రెండు దేశాల క్రికెట్ పై తీవ్ర ప్రభావం చూపాయి. త్వరలో పాకిస్థాన్ లో జరగాల్సిన ట్రై సిరీస్ నుంచి ఆఫ్ఘాన్ జట్టు తప్పుకుంటూ సంచలన నిర్ణయం తీసుకుంది. పాకిస్తాన్ వైమానిక దాడుల్లో తమ ముగ్గురు యువ క్రికెటర్లు మరణించడంతోనే ఆఫ్ఘాన్ ఈ నిర్ణయం తీసుకుంది. తాజాగా పాక్ కు ఆఫ్ఘానిస్తాన్ మరో షాకిచ్చింది. తన అండర్-19 జట్టును పాకిస్తాన్‌కు బదులుగా భారత్‌కు పంపాలని నిర్ణయించింది.

# అంతర్జాతీయ పరిణామాలే కీలకం



దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం మెరుగ్గా కదలాడే అవకాశం ఉంది. ఇప్పటికే కార్పొరేట్ ఫలితాల సీజన్ మొదలైంది. జీఎసటీ తగ్గటం, కొనుగోళ్లు పెరగటంతో కంపెనీల మార్జిన్లు పెరిగే అవకాశం ఉంది. అయితే జియో పొలిటికల్ పరిణామాలపై ఓ కన్నేయటం మంచి ది. ఎంపిక చేసుకున్న స్టాక్స్‌లోనే ట్రేడింగ్ చేయాలి. నిఫ్టీ 25,700 ఎగువన నిలదొక్కుకుంటే మూమెంటమ్ మరింత బలపడుతుంది. ప్రస్తుతం ఆటో, మెటల్స్, డిఫెన్స్, టెలికాం, బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగ షేర్లు జోరు ప్రదర్శిస్తున్నాయి. స్టాక్ రికమండేషన్స్‌పిడిలైట్: రెండేళ్లుగా ఎలాంటి రిటర్న్ ఇవ్వని ఈ షేరు ప్రస్తుతం పుంజుకుంటోంది. ఫిబ్రవరి నుంచి అప్‌ట్రెండ్‌లో కొనసాగుతోంది. నేపథ్యంలో లాభదాయకత పెరగవచ్చు. గత శుక్రవారం రూ.544 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.525 స్థాయిలో ప్రవేశించి రూ.650 టార్గెట్ ధరతో కొనుగోలు చేయవచ్చు. రూ.505 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

# ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ డ్రాగన్ షూట్ ఆగిందా



టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న భారీ యాక్షన్ ఎంట ర్టైనర్ "డ్రాగన్" చిత్రంపై సినీ అభిమానుల్లో విపరీతమైన హైప్ నెలకొంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. ఈ సినిమాలో రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, ఫస్ట్ లుక్‌లు ప్రేక్షకులను ఆకట్టుకుని, సినిమాపై అంచనాలను మరింత పెంచేశాయి. అయితే తాజాగా ఈ భారీ ప్రాజెక్ట్‌పై అనూహ్యమైన వార్త బయటకు రావడంతో అభిమానుల్లో కలకలం రేగింది.సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న రూమర్స్ ప్రకారం ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్‌ల మధ్య సృజనాత్మక విభేదాలు తలెత్తాయి అని టాక్ నడుస్తుంది. మొదటి షెడ్యూల్ అవుట్‌పుట్ చూసి ఎన్టీఆర్ సంతృప్తి చెందలేదని, కొన్ని మార్పులు చేయాలని సూచించడంతో మధ్య చిన్న విభేదాలు చోటుచేసుకున్నాయని సమాచారం. ఈ నేపథ్యంలో ప్రాజెక్ట్‌ను తాత్కాలికంగా నిలిపివేసినట్లు కూడా టాలీవుడ్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మేకర్స్ మాత్రం ఇప్పటివరకు అధికారిక ప్రకటన చేయలేదు. అయితే "డ్రాగన్" షూట్ నిలిచిందా లేదా అన్న దానిపై త్వరలోనే క్లారిటీ రానుందని సినీ వర్గాలు చెబుతున్నాయి.ఎన్టీఆర్ తన లుక్ కోసం బాగా కష్టపడి, శరీరాకృతిని కూడా పూర్తిగా మార్చుకున్న సంగతి తెలిసిందే. మరోవైపు ప్రశాంత్ నీల్ కూడా "సలార్" తరువాత ఈ ప్రాజెక్ట్‌ను తన కెరీర్‌లో కీలకమైనదిగా భావిస్తున్నారు. ఇంతలో ఈ రూమర్స్ రావడంతో అభిమానులు కొంత ఆందోళనకు గురవుతున్నారు. మరి "డ్రాగన్" షూట్ నిజంగానే ఆగిపోయిందా? లేక ఇవన్నీ కేవలం గాసిప్స్ మాత్రమేనా? అన్నది అధికారిక సమాచారం వస్తే కాని తెలియదు.వార్ 2 చిత్రంతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ కాస్త నిరాశ చెందడంతో ఇప్పుడు అంతా కూడా డ్రాగన్‌పైనే ఫుల్ హోప్స్ పెట్టుకున్నారు.

# విజయ్ దేవరకొండ బోల్డ్ కామెంట్స్ నెట్టింట మరోసారి వైరల్





యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరో విజయ్ దేవరకొండ మళ్లీ సోషల్ మీడి యాలో ట్రెండ్ అవుతున్నాడు. సినిమాలతో, స్టైల్‌తో, మాటలతో ఎప్పుడూ వార్తల్లో నిలిచే విజయ్, ఇటీవల విడుదలైన 'కింగ్‌డమ్' సినిమాతో బాక్సాఫీస్ వద్ద పెద్దగా విజయం సాధించలేకపోయాడు. ప్రస్తుతం ఆయన దిల్ రాజు నిర్మాణంలో రూపొందుతున్న 'రౌడీ జనార్దన్', అలాగే రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మరో సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ రెండు చిత్రాల్లో ఆయన సరసన కీర్తి సురేష్, రష్మిక మందా నా నటిస్తున్నారు.ఇటీవల రష్మికతో విజయ్ సీక్రెట్ ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారని వార్తలు వస్తుండగా, ఇప్పుడు ఆయన చేసిన పాత కామెంట్లు మరోసారి హాట్ టాపిక్‌గా మారాయి. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో విజయ్ నటించిన 'లైగర్' మూవీ ప్రమోషన్‌ల సమయంలో, బాలీవుడ్ దర్శకుడు కరణ్ జోహార్ హోస్ట్ చేసిన 'కాఫీ విత్ కరణ్' షోలో పాల్గొన్నాడు. ఆ సందర్భంగా కరణ్ అడిగిన బోల్డ్ ప్రశ్నలకు విజయ్ ఇచ్చిన సమాధానాలు అప్పట్లో సంచలనం సృష్టించాయి. "నువ్వు ఎప్పుడైనా పబ్లిక్ ప్లేస్‌లో శృంగారం చేశావా?" అని అడగ్గా, విజయ్ ఏ మాత్రం ఆలోచించకుండా "అవును, బోటులో చేశా%ో% అవసరమైతే కారులో కూడా చేస్తా" అని చెప్పాడు. అంతేకాకుండా "ముగ్గురితో ఒకేసారి చేయడంలో కూడా నాకు ఇబ్బంది లేదు" అని చెప్పడంతో ఆ కామెంట్స్ కాంట్రవర్సీగా మారాయి.ఇప్పుడు ఆ క్లిప్ మళ్లీ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కొందరు నెటిజన్లు "సౌత్‌లో ఇంత బోల్డ్‌గా సమాధానమిచ్చే హీరో మరొకరు లేరు" అని వ్యాఖ్యానిస్తుండగా, మరికొందరు "షో హైప్ కోసం అలా మాట్లాడాడు" అంటూ ట్రోల్ చేస్తున్నారు. ఈ వ్యాఖ్యలపై స్పష్టతనిస్తూ.. విజయ్ దేవరకొండ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కొన్ని కామెంట్స్ చేశాడు. అది కేవలం షో స్పిరిట్‌లో భాగంగా నేను చెప్పిన సరదా సమాధానం మాత్రమే. కాఫీ విత్ కరణ్ షోలో అలాంటి ప్రశ్నలు, సమాధానాలే ప్రధాన ఆకర్షణ. నేను ఎవరికీ ఇబ్బంది కలిగించాలనుకోలేదు అని తెలిపారు. ప్రస్తుతం విజయ్ వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉండగా, ఆయన కొత్త సినిమాలపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# బ్లాక్ సారీలో మతిపోగొట్టిన ప్రగ్య ఎంత ముద్దుగుందో చూడండి



అందం, అభినయం ఉన్న అవకాశాలు లేక ఎదురుచూస్తున్న భామల్లో ఈ ముద్దుగుమ్మ ఒకరు. ఈ చిన్నదాని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తన నటనతోనే కాదు గ్లామర్ తోనూ ప్రేక్షకులను ఆకట్టుకొని ప్రేక్షకులను మెప్పించింది ఈ బ్యూటీ. స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ లు అందికుంటున్నా భామ ప్రగ్య.అందం, అభినయం ఉన్న అవకాశాలు లేక ఎదురుచూస్తున్న భామల్లో ఈ ముద్దుగుమ్మ ఒకరు. ఈ చిన్నదాని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తన నటనతోనే కాదు గ్లామర్ తోనూ ప్రేక్షకులను ఆకట్టుకొని ప్రేక్షకులను మెప్పించింది ఈ బ్యూటీ. స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ లు అందికుంటున్నా భామ ప్రగ్యఅందం, అభినయం ఉన్న అవకాశాలు లేక ఎదురుచూస్తున్న భామల్లో ఈ ముద్దుగుమ్మ ఒకరు. ఈ చిన్నదాని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తన నటనతోనే కాదు గ్లామర్ తోనూ ప్రేక్షకులను ఆకట్టుకొని ప్రేక్షకులను మెప్పించింది ఈ బ్యూటీ. స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ లు అందికుంటున్నా భామ ప్రగ్య.డేగ అనే సినిమాతో ఈ ముద్దుగుమ్మ ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. తమిళం, తెలుగుతో పాటు హిందీలో కూడా తెరంగేట్రం చేసింది ఈ బ్యూటీ. మిర్చి లాంటి కుర్రాడు సినిమాతో తెలుగు సినీరంగంలోకి అడుగుపెట్టింది. తరువాత క్రిష్ దర్శకత్వంలో వచ్చిన కంచె సినిమాలో నటించింది. కంచె సినిమాలో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది.డేగ అనే సినిమాతో ఈ ముద్దుగుమ్మ ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. తమిళం, తెలుగుతో పాటు హిందీలో కూడా తెరంగేట్రం చేసింది ఈ బ్యూటీ. మిర్చి లాంటి కుర్రాడు సినిమాతో తెలుగు సినీరంగంలోకి అడుగుపెట్టింది. తరువాత క్రిష్ దర్శకత్వంలో వచ్చిన కంచె సినిమాలో నటించింది. కంచె సినిమాలో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఈ సినిమాతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసినా కూడా అంతగా పాపులర్ అవ్వలేకపోయింది. సినిమాలతో పాటు చాలా యాడ్స్ లోనూ నటించింది. ఇక ఈ ముద్దుగుమ్మ అఖండ సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఈ సినిమాతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసినా కూడా అంతగా పాపులర్ అవ్వలేకపోయింది. సినిమాలతో పాటు చాలా యాడ్స్ లోనూ నటించింది. ఇక ఈ ముద్దుగుమ్మ అఖండ సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకుంది.సోషల్ మీడియాలో ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంది. ఇదిలా ఉంటే మొన్నామధ్య ప్రగ్యా జైస్వాల్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఓ స్టార్ క్రికెటర్ తో డేటింగ్ చేయాలని ఉంది అంటూ చెప్పుకొచ్చింది ఈ ముద్దుగుమ్మ.సోషల్ మీడియాలో ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంది. ఇదిలా ఉంటే మొన్నామధ్య ప్రగ్యా జైస్వాల్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఓ స్టార్ క్రికెటర్ తో డేటింగ్ చేయాలని ఉంది అంటూ చెప్పుకొచ్చింది ఈ ముద్దుగుమ్మ.శుభ్‌మాన్‌తో డేటింగ్ చేయాలనుకుంటున్నట్లు ప్రగ్యా జైస్వాల్ చెప్పుకొచ్చింది. గతంలో సచిన్ టెండూల్కర్ కూతురు సారాతో శుభ్‌మన్ డేటింగ్ చేస్తున్నాడని గతంలో వార్తలు వచ్చాయి. ఈ జంట తరచూ మీడియా కంట పడుతూనే ఉన్నారు. ఇక ఇప్పుడు ప్రగ్యా జైస్వాల్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి.శుభ్‌మాన్‌తో డేటింగ్ చేయాలనుకుంటున్నట్లు ప్రగ్యా జైస్వాల్ చెప్పుకొచ్చింది. గతంలో సచిన్ టెండూల్కర్ కూతురు సారాతో శుభ్‌మన్ డేటింగ్ చేస్తున్నాడని గతంలో వార్తలు వచ్చాయి. ఈ జంట తరచూ మీడియా కంట పడుతూనే ఉన్నారు. ఇక ఇప్పుడు ప్రగ్యా జైస్వాల్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి.

# రెడ్ డ్రస్‌లో రెడ్ హాట్‌గా మెరిసిన రకుల్ ప్రీత్ సింగ్



తెలుగు ప్రేక్షకులకు ఇష్టమైన హీరోయిన్ రకుల్. తక్కువ సమయంలోనే తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ అందాల భామ. తెలుగు, తమిళం, హిందీ భాషలలో అనేక హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఇప్పుడు మాత్రం సినిమాలకు దూరంగా ఉంటుంది. రకుల్ లేటెస్ట్ ఫొటోస్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.తెలుగు ప్రేక్షకులకు ఇష్టమైన హీరోయిన్ రకుల్. తక్కువ సమయంలోనే తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ అందాల భామ. తెలుగు, తమిళం, హిందీ భాషలలో అనేక హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఇప్పుడు మాత్రం సినిమాలకు దూరంగా ఉంటుంది.తెలుగు ప్రేక్షకులకు ఇష్టమైన హీరోయిన్ రకుల్. తక్కువ సమయంలోనే తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ అందాల భామ. తెలుగు, తమిళం, హిందీ భాషలలో అనేక హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఇప్పుడు మాత్రం సినిమాలకు దూరంగా ఉంటుంది.హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. పాన్ ఇండియా సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. ఈ వయ్యారి భామ తన అందంతో, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. తక్కువ సమయంలోనే ఈ బ్యూటీ విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. పాన్ ఇండియా సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. ఈ వయ్యారి భామ తన అందంతో, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. తక్కువ సమయంలోనే ఈ బ్యూటీ విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. రకుల్ ఇప్పుడు ఎక్కువగా హిందీలో నటిస్తుంది. ఇటీవలే ఆమె దే దే ప్యార్ దే 2 చిత్రంలో నటించింది. ఆయేషా ఖురానా పాత్రలో కనిపించనుంది. ఇందులో అజయ్ దేవగన్, ఆర్. మాధవన్, టబు కీలకపాత్రలు పోషించగా.. నవంబర్ 14న రిలీజ్ కానుంది.రకుల్ ఇప్పుడు ఎక్కువగా హిందీలో నటిస్తుంది. ఇటీవలే ఆమె దే దే ప్యార్ దే 2 చిత్రంలో నటించింది. ఆయేషా ఖురానా పాత్రలో కనిపించనుంది. ఇందులో అజయ్ దేవగన్, ఆర్. మాధవన్, టబు కీలకపాత్రలు పోషించగా.. నవంబర్ 14న రిలీజ్ కానుంది.చాలా కాలంగా తెలుగు సినిమాలకు దూరంగా ఉంటుంది రకుల్. కానీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంది. తాజాగా ఈ ముద్దగుమ్మ షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి.చాలా కాలంగా తెలుగు సినిమాలకు దూరంగా ఉంటుంది రకుల్. కానీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంది. తాజాగా ఈ ముద్దగుమ్మ షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి.

# అందుకే బిగ్‌బాస్‌కు వచ్చావంటూ రీతూపై విషం కక్కిన ఆయేషా



బిగ్ బాస్ హౌస్ లో సోమవారం (అక్టోబర్ 20) జరిగిన నామినేషన్స్ ప్రక్రియ ఒక యుద్ధాన్ని తలపించింది. కంటెస్టెంట్ల మధ్య మాటల తూటాలు పేలాయి. ముఖ్యంగా ఆయేషా జీనత్ రీతూ చౌదరిపై పర్సనల్ అటాక్ చేసింది. ' ఎందుకే నీకీ ఓవరాక్షన్.. అసలు హౌస్ లో నీ పద్దతే నచ్చడం లేదు.. కేవలం లవ్ ట్రాక్స్ కోసమే బిగ్ బాస్ హౌస్ లోకి వచ్చావ్' అంటూ రీతూపై నీచమైన కామెంట్స్ చేసింది ఆయేషా. దీనికి రీతూ కూడా గట్టిగానే కౌంటర్ ఇచ్చింది. నామినేషన్స్ ప్రక్రియలో భాగంగా ఈ తతంగం చోటు చేసుకుంది. నామినేషన్స్ కోసం బిగ్ బాస్ ఓ టాస్క్ ఇచ్చాడు. కెప్టెన్స్ అయిన సుమన్ శెట్టి-గౌరవ్ ఇద్దరినీ చెరో పిల్ సెలక్ట్ చేసుకోవాలని బిగ్‌బాస్ కోరాడు. దీంతో సుమన్ శెట్టి ఆరెంజ్, గౌరవ్ బ్లూ కలర్ పిల్‌ని ఎంచుకున్నారు. తర్వాత వీళ్లు ఆ పిల్ పవర్‌తో హౌస్‌లో చెరో వ్యక్తిని సెలక్ట్ చేసుకోమని సూచించాడు. అలా సెలక్ట్ చేసుకున్న వారికి నామినేట్ చేసే పవర్ వస్తుందన్నమాట. దీంతో సుమన్ శెట్టి ఇమ్మాన్యుయేల్ ను, గౌరవ్ అయేషాను సెలెక్ట్ చేసుకున్నారు. ఆపై వీరిద్దరికి బెలూన్ టాస్క్ ఇచ్చాడు బిగ్ బాస్. గదిలో ఉన్న బెలూన్స్ అన్నిటినీ పగలగొట్టి నామినేషన్స్ టికెట్స్ తీసుకోవాలన్నాడు. అలా టికెట్స్ పొందిన వారికి నామినేషన్స్ చేసే పవర్స్ వస్తాయన్నాడు. అలా ఆయేషాకు మూడు స్లిప్స్, ఇమ్మాన్యుయేల్ కు 5 స్లిప్స్ లభించాయి. అందులో ఉన్న పవర్స్‌ని ఎవరితో పంచుకోవాలో మీరే నిర్ణయించుకోండి అంటూ బిగ్‌బాస్ ఆఫర్ ఇచ్చాడుమొదట ఇమ్మాన్యుయేల్ కళ్యాణ్, దివ్య నికితా, రమ్య మోక్ష, తనూజ, రీతూ చౌదరిలకు ఒక్కో స్లిప్ ఇచ్చేశాడు ఇమ్మూ. ఇక అయేషా ఏమో సంజన, శ్రీనివాస్ ఇద్దరికీ చెరో స్లిప్ ఇచ్చేసి డైరెక్ట్ నామినేట్ చేసే పవర్ ఉన్న స్లిప్‌ని మాత్రం తన దగ్గర పెట్టుకుంది. ఆ పవర్‌తోనే రీతూ చౌదరిని డైరెక్ట్ నామినేట్ చేసింది అయేషా. ఇక స్లిప్స్ అందుకున్న మిగిలినవారు తోటి హౌస్ మేట్స్ ను నామినేట్ చేశారు. అలా ఫైనల్ గా నామినేషన్స్ ప్రక్రియ ముగిసేసరికి మొత్తం 8 మంది కంటెస్టెంట్స్ లిస్ట్‌లో చేరారు. ఇక్కడ గమనించాల్సిన విషయమేమిటంటే.. వీరిలో వైల్డ్‌కార్డ్స్ నుంచి కేవలం ఇద్దరు మాత్రమే ఉన్నారు. మొత్తానికి ఏడో వారంలో రీతూ చౌదరి, కళ్యాణ్, తనూజ, రాము, దివ్య, సంజనా, రమ్య మోక్ష, శ్రీనివాస సాయి నామినేషన్స్ లో నిలిచారు.

# మహేష్, తారక్, చరణ్, వెంకీలతో సినిమాలు చేసిన ఏకైక డైరెక్టర్ ఎవరో తెలుసా



ఇప్పుడు ప్రపంచం మొత్తం తెలుగు సినిమాల వైపు ఆసక్తికరంగా చూస్తుంది. పాన్ ఇండియా సినిమాలకు టాలీవుడ్ పెట్టింది పేరుగా మారిం ది. బాహుబలి సినిమాతో తెలుగు సినిమా స్థాయి ఒక్కసారిగా ప్రపంచం మొత్తం మారుమ్రో గుతుంది. మన తెలుగు హీరోలందరూ ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ బాబు రాజమౌళి దర్శకత్వంలో పాన్ గ్లోబల్ మూవీ చేస్తున్నాడు. ఏ సినిమా ప్రపంచాన్నిషేక్ చేయడానికి రెడీ అవుతుంది. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. అలాగే రామ్ చరణ్ బుచ్చిబాబు దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడు.. ఈ సినిమా కూడాపాన్ ఇండియా మూవీగా తెరకెక్కుతుంది. అలాగే తారక్ కూడా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో డ్రాగన్ అనే సినిమా చేస్తున్నాడు.. ఈ సినిమా కూడా పాన్ ఇండియా మూవీగా తెరకెక్కనుంది.అలాగే సీనియర్ హీరో వెంకటేష్ కుర్ర హీరోలకు పోటీగా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నాడు. ఇదిలా ఉంటే మహేష్ బాబు, ఎన్టీఆర్, రామ్ చరణ్, వెంకటేష్‌లతో సినిమాలు చేసిన ఏకైక దర్శకుడు ఎవరో తెలుసా.? ఈ స్టార్ హీరోలతో సినిమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు ఆ దర్శకుడు అతను ఎవరో గుర్తుపట్టారా.? అతను మరెవరో కాదు ఒకప్పుడు సూపర్ హిట్ సినిమాలకు పెట్టింది పేరు శ్రీను వైట్ల. ఒకానొక సమయంలో శ్రీను వైట్ల సినిమాలకు విపరీతమైన క్రేజ్ ఉండేది.తనదైన కామెడీ కంటెంట్ తో సినిమాలు తెరకెక్కించి మెప్పించాడు శ్రీను వైట్ల.. ప్రస్తుతం ఆయన సినిమాలకు గ్యాప్ ఇచ్చాడు. ఇక మహేష్ బాబుతో దూకుడు, ఆగడు సినిమాలు చేశాడు శ్రీను వైట్ల, అలాగే ఎన్టీఆర్ తో బాద్షా, వెంకటేష్ తో నమోవెంకటేశాయ, రామ్ చరణ్ తో బ్రూస్ లీ సినిమాలు చేశాడు శ్రీను వైట్ల. చివరిగా ఆయన గోపిచంద్ తో సినిమా చేశాడు. కానీ ఆ సినిమా కూడా ఫ్లాప్ అయ్యి

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567